
# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 10-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:142 | పేజీలు: 4 | వెల: రూ.1/-







## నాతో ఏ సంబంధం లేకపోయినా

అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య అనుబంధానికి, ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్ అని ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల అన్నారు. రాష్ట్రంలోని ప్రతి అన్నకు, ప్రతి తమ్ముడికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని బంధాలకన్నా రక్త సంబంధం గొప్పదని... తనతో రక్త సంబంధం లేకపోయినా... వైఎస్సార్ అనే మూడక్షరాల అనుబంధాన్ని సంబంధంగా ఏర్పరుచుకుని తనను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ప్రతి అన్న, ప్రతి తమ్ముడు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో సుఖంగా ఉండాలని కోరుకుంటున్నానని చెప్పారు.

### సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన

# మంత్రి సీతక్క

- కోటి మంది తెలంగాణ ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేయాలని కంకణం కట్టుకున్న ఈ చేయికి రాఖీ కట్టడం నా అదృష్టం - మంత్రి సీతక్క



హైదరాబాద్: కోటి మంది తెలంగాణ ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేయాలని కంకణం కట్టుకున్న ఈ చేయికి రాఖీ కట్టడం నా అదృష్టం అని మంత్రి సీతక్క అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. సోదరుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసంకల్పం నెరవేరి, తెలంగాణ ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నిండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని సీతక్క తెలిపారు. "అక్షరాలతో రచించలేనిది%ౕ% మాటలతో నిర్వచించలేనిది%ౕ% సీతక్కతో నా అనుబంధం%ౕ% ప్రతి రాఖీ పౌర్ణమి నాడు%ౕ% ఆ బంధం మరింతగా వికసిస్తూనే ఉంటుంది." అని సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ లో పేర్కొన్నారు.

### చిన్నారులు, బ్రహ్మకుమారీలతో ప్రధాని మోదీ

# రక్షాబంధన్ వేడుకలు

## ప్రధాని అధికారిక నివాసంలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

- ప్రధాని మోదీకి రాఖీలు కట్టి ఆప్యాయత పంచిన చిన్నారులు
- పిల్లలను ఆశీర్వదించి, వారితో సరదాగా గడిపిన ప్రధాని
- వేడుకల్లో ప్రత్యేకంగా పాల్గొని రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు
- సోషల్ మీడియా వేదికగా దేశ ప్రజలకు ప్రధాని రాఖీ శుభాకాంక్షలు





న్యూఢిల్లీ,ఆగస్టు09,(నిజం చెపుతాం)సోదరసోదరీ అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిన్నారుల ఆప్యాయతల మధ్య ఎంతో ఆనందంగా జరుపుకున్నారు. శనివారం నాడు ఢిల్లీలోని తన అధికారిక నివాసం నెం.7, లోక్ కల్యాణ్ మార్గ్‌లో జరిగిన ఈ వేడుకల్లో పాఠశాల విద్యార్థులు, బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ఎంతో ఉత్సాహంగా ప్రధాని మోదీకి రాఖీలు కట్టి తమ ప్రేమను చాటుకున్నారు. కొందరు చిన్నారులు ప్రధానితో కరచాలనం చేయగా, మరికొందరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇంకొందరు ఆయన చెంపపై ముద్దులు పెట్టి తమ అభిమానాన్ని వ్యక్తపరిచారు. చిన్నారుల ఆప్యాయతకు ప్రధాని మోదీ కూడా అంతే ప్రేమగా స్పందించారు. వారిని దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా పలకరించి, ఆశీస్సులు అందించారు. ప్రధాని చుట్టూ చిన్నారులు సందడి చేస్తున్న చిత్రాలను ప్రధానమంత్రి కార్యాలయం విడుదల చేసింది. ఈ వేడుకల్లో బ్రహ్మకుమారీలు కూడా పాల్గొన్నారు. పలువురు బ్రహ్మకుమారీలు ప్రధానికి పవిత్రమైన రాఖీని కట్టి శుభాకాంక్షలు తెలిపారు. వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ప్రధాని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

### ఎన్నికల వ్యవస్థ ప్రక్షాళనలో భాగంగా

# ఈసీ కీలక నిర్ణయం

## 334 రాజకీయ పార్టీలపై వేటు

- గత ఆరేళ్లుగా ఒక్క ఎన్నికలోనూ పోటీ చేయకపోవడమే కారణం
- రిజిస్టర్డ్ చిరునామాల్లోనూ కనిపించని పార్టీ కార్యాలయాలు
- తాజా చర్యతో 2,520కి తగ్గిన గుర్తింపు లేని పార్టీల సంఖ్య
- దేశంలో 6 జాతీయ, 67 రాష్ట్ర పార్టీలు ఉన్నాయని వెల్లడి




న్యూఢిల్లీ,ఆగస్టు09,(నిజం చెపుతాం) దేశంలోని రాజకీయ వ్యవస్థ ప్రక్షాళన దిశగా కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. గత ఆరేళ్లుగా కనీసం ఒక్క ఎన్నికలో కూడా పోటీ చేయని, క్రియారహితంగా ఉన్న 334 రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తున్నట్లు శనివారం అధికారికంగా ప్రకటించింది. కేవలం కాగితాలకే పరిమితమైన ఈ పార్టీలపై వేటు వేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచాలని ఈసీ లక్ష్యంగా పెట్టుకుంది. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం, రిజిస్టర్ అయిన పార్టీలు క్రమం తప్పకుండా ఎన్నికల్లో పోటీ చేయాల్సి ఉంటుంది. అయితే, 2019 నుంచి ఇప్పటివరకు ఈ 334 పార్టీలు ఏ ఎన్నికలోనూ తమ అభ్యర్థులను నిలబెట్టలేదు. అంతేకాకుండా, ఈ పార్టీలు రిజిస్ట్రేషన్ సమయంలో ఇచ్చిన చిరునామాలలో వాటి కార్యాలయాలు భౌతికంగా లేవని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలిందని ఈసీ స్పష్టం చేసింది. ఈ రెండు కీలక నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకే వాటి గుర్తింపును రద్దు చేసినట్లు వివరించింది.

### మతం దాచి పెళ్లి చేసుకుంటే

# పదేళ్ల జైలు

- మతం దాచి పెళ్లి చేసుకుంటే కఠిన చర్యలు తీసుకోవాలని హర్యానా సర్కార్ ఆదేశం
- మోసపూరిత వివాహాలను చట్ట ప్రకారం రద్దు చేయనున్న అధికారులు
- మైనర్లు, మహిళలు, ఎస్సీ/ఎస్టీల మత మార్పిడిపై మరింత కఠిన శిక్షలు




### 5 పాక్ యుద్ధ విమానాలను

# కూల్చేశాం

## ఎయిర్ ఫోర్స్ చీఫ్

- ఆపరేషన్ సిందూర్ లో పాక్ కు జరిగిన నష్టంపై తాజాగా వివరణ
- మరో భారీ విమానాన్ని కూడా నేలకూల్చామన్న ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్
- వీటిని కూల్చేసిన ఘనత ఎస్-400 దేనని వెల్లడి



న్యూఢిల్లీ,ఆగస్టు09,(నిజం చెపుతాం) ఆపరేషన్ సిందూర్ తో పాకిస్థాన్ కు భారీగా నష్టం వాటిల్లిందని భారత వాయుసేన చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తాజాగా వెల్లడించారు. పక్కా ప్రణాళికతో ఆపరేషన్ సిందూర్ నిర్వహించామన్నారు. పాక్ భూభాగంలోని ఉగ్రవాద క్యాంపులను ధ్వంసం చేయడానికి క్షిపణులు వినియోగించామని చెప్పారు. ప్రతిదాడులు చేసేందుకు పాకిస్థాన్ ప్రయత్నించగా మన సేనలు సమర్థమంతంగా అడ్డుకున్నాయని వివరించారు. ఈ క్రమంలో పాకిస్థాన్ యుద్ధ విమానాలు మన సరిహద్దుల్లోకి రాగా ఐదు ఫైటర్ జెట్లను కూల్చేశామని చెప్పారు.

### బీసీ వ్యక్తి తెలంగాణ

# సీఎం కావడం ఖాయం

- రేవంత్ రెడ్డితో విభేదాలు ఉన్నాయనే వార్తలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందన
- అవన్నీ తప్పుడు వార్తలన్న పీసీసీ చీఫ్
- రేవంత్ తో మంచి అనుబంధం ఉందని వ్యాఖ్య




హైదరాబాద్,ఆగస్టు09,(నిజం చెపుతాం) సీఎం రేవంత్ రెడ్డితో తనకు విభేదాలు ఉన్నాయని సోషల్ మీడియాలో కొందరు ప్రచారం చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఆ ప్రచారంలో నిజం లేదని... అవన్నీ తప్పుడు వార్తలని చెప్పారు. రేవంత్ కు, తనకు మధ్య మంచి అనుబంధం ఉందని తెలిపారు. తమ మధ్య ఉన్న సత్సంబంధాల వల్లే బీసీ రిజర్వేషన్లపై పోరాటం చేయగలిగామని చెప్పారు. బీజేపీ నేతలు బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, ఈటల రాజేందర్ ల మౌనం బీసీలకు అన్యాయం చేస్తుందని అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి తెలంగాణ ముఖ్యమంత్రి కావడం ఖాయమని జోస్యం చెప్పారు.

### ఢిల్లీలో

# భారీ వర్షాలు

## గోడ కూలి 8 మంది మృతి

- జైత్‌పూర్ ప్రాంతంలోని మురికివాడలో కూలిన గోడ
- ఇద్దరు చిన్నారులు సహా ఎనిమిది మంది మృతి
- 130కి పైగా విమాన సర్వీసులు ఆలస్యర్



దేశ రాజధాని ఢిల్లీలో కురుస్తున్న కుండపోత వర్షాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. శనివారం ఉదయం ఆగ్నేయ ఢిల్లీలోని జైత్‌పూర్ ప్రాంతంలో ఓ గోడ కూలిపోవడంతో ఇద్దరు చిన్నారులు, మహిళలతో సహా ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, జైత్‌పూర్‌లోని హరి నగర్ మురికివాడలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి అక్కడి ఓ ఆలయం సమీపంలోని గోడ పూర్తిగా నానిపోయింది. ఉదయం ఒక్కసారిగా పెద్ద శబ్దంతో గోడ కూలిపోవడంతో సమీపంలో నివసిస్తున్న వారు శిథిలాల కింద చిక్కుకుపోయారు.

### ఆధార్ ఫేస్ అథెంటికేషన్‌తో

# సరికొత్త రికార్డు

## జులైలో 19 కోట్లకు పైగా లావాదేవీలు

- జులైలో రికార్డు స్థాయిలో ఆధార్ ఫేస్ అథెంటికేషన్ లావాదేవీలు
- గతేడాది ఇదే నెలతో పోలిస్తే గణనీయమైన వృద్ధి నమోదు
- 150కి పైగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఫేస్ టెక్నాలజీ వినియోగం




### కేసీఆర్ కు రాఖీలు కట్టిన

# తోబుట్టువులు

- కేసీఆర్ ఇంట్లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు
- మాజీ సీఎంకు రాఖీ కట్టిన ముగ్గురు సోదరీమణులు
- పెద్ద అక్క కాళ్లకు మొక్కి ఆశీర్వచనం తీసుకున్న కేసీఆర్

## ముఖ్యమైన పనుల వల్ల ఢిల్లీలో కేటీఆర్.. వేడుకలకు దూరం

హైదరాబాద్,ఆగస్టు09,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంట్లో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. రాఖీ పూర్ణిమ సందర్భంగా కేసీఆర్‌కు ఆయన అక్కలు లక్ష్మీబాయి, జయమ్మ, చెల్లెలు వినోదమ్మ రాఖీ కట్టారు. కేసీఆర్ ఆరోగ్యంగా, దీర్ఘాయుష్మంతుడై ఉండాలని వారు ఆకాంక్షించారు. తమ సోదరుడికి మిఠాయిలు తినిపించారు. ఈ వేడుకల్లో కేసీఆర్ అర్ధాంగి శోభమ్మ తదితరులు కూడా పాల్గొన్నారు.రాఖీ కట్టిన అనంతరం కేసీఆర్ తన అక్క లక్ష్మీబాయి కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకున్నారు. తన సోదరీమణులకు ఎప్పుడూ అండగా ఉంటానని కేసీఆర్ మాట ఇచ్చారు.



# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాసంలో ఘనంగా రాఖీల పండుగ వేడుకలు





**- బీర్ల ఐలయ్యకి రాఖీలు కట్టిన అక్కా చెల్లెళ్లు ఆడపడుచులు**

**- అక్క చెల్లెళ్లకు చీరలను బహుమతిగా అందజేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 09(నిజం చెపుతాం)హైదరాబాద్ బంజారాహిల్స్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నివాసంలో రాఖీల పండుగ వేడుకలను అక్క చెల్లెళ్ళు,మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలేరు నియోజకవర్గం,మరియు ఇతర ప్రాంత ఆడబిడ్డలు,మహిళలు,అక్క,చెల్లెల్లు బీర్ల అయిలయ్యకి రాఖీలు కట్టి మిఠాయి తినిపించి రాఖీల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రాఖీ పండుగ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రాఖీ కట్టిన ఆడబిడ్డలకు,అక్క చెల్లెళ్లకు చీరలను బహుమతులుగా అందజేసి అన్న చెల్లెళ్ల అనుబంధాన్ని వ్యక్తం చేశారు. ఈ రాఖీ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర,ఆలేరు నియజవర్గా అక్క చెల్లెళ్లకు ఆడబిడ్డలకు రాఖీల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అక్క చెల్లెళ్లు ఆడబిడ్డలతో వచ్చిన ప్రజాప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని,ఈ రాఖీ పండుగ సందర్భంగా మరోసారి అక్క చెల్లెలు అందరికీ రాఖీల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ...మీ...సోదరుడుగా,మీ...అన్నగా, మీ...తమ్ముడిగా వెన్నంటి ఉండి ఆలేరు అభివృద్ధిలో మీసహాయ సహకారాలతో ముందుకు వెళ్తానని అన్నారు.మా అక్క చెల్లెల ఆశీర్వాదం నాపై ఎప్పటికీ ఉండాలని కోరుతూ...మరోసారి రాఖీల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ మహిళలు, బంధువులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 65 వ జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



డిండి ఆగస్టు 09, నిజంచెపుతాం: డిండి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద 65వ జాతీయ యువజన కాంగ్రెస్ దినోత్సవం ఘనముగా నిర్వహించడము జరిగింది ఈ సందర్భంగా డిండి మండల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డమీది సాయి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పోలా వెంకటేష్, మండల మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, మండల నాయకులు అబ్దుల్ కలీమ్, బాధమోని శ్రీనివాస్ గౌడ్, షేఖ్ ఉమర్, మొహమ్మద్ ఖయ్యుమ్, నరేష్, వంగల శేఖర్ రెడ్డి, అవుట మల్లేష్,మాజీ ఉప సర్పంచ్ నూకం వెంకటేష్, భూషిపాక బాలయ్య, కొప్పు ప్రవీణ్ యువజన కాంగ్రెస్ నాయకులు ఆసిఫ్, మహమ్మద్ షబ్బీర్, శ్రీశైలం, నల్లగంతుల శివ, గడ్డ మీది కిట్టు, ముహమ్మద్ పసీన్, బుష్పక సాయిలు, మరియు ఎన్ ఎస్ యూ ఐ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# రావుల చంద్రశేఖర్ రెడ్డికి రాఖీ కట్టిన సోదరి విజయలక్ష్మి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 09 (నిజం చెపుతాం) రాఖీ పండుగ సందర్భంగా నేడు మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డికి హైదరాబాద్ లో ఆమె స్వగృహంలో ఆయన సోదరి యన్.విజయ లక్ష్మి,రావుల చంద్రశేఖర్ రెడ్డికి రాఖీ కట్టి ఆశీషులు తీసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ..రక్షా బంధన్ అంటే రెండు గొప్ప బంధాల వారధి,అన్నా చెల్లెళ్ల,అన్నదమ్ముల మధ్య అనుబంధానికి,ఆత్మీయతకు నిదర్శనంగా రాఖీ పండుగ జరుపుకుంటారని ఈ రక్షా బంధన్ ప్రజలలో సుఖ సంతోషాలు,అష్ట ఐశ్వర్యాలతో తేవాలని ఆకాంక్షించారు.తెలంగాణ అక్కాచెల్లెలకు,అన్నదమ్ములకు ఆయన రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.

# యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**- యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుగ్గ శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు.**

మోటకొండూరు: ఆగస్టు 09(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుగ్గ శ్రీనివాస్ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకల పని చేస్తుంది. పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల పక్షాన నిలబడుతూ...నిరంతరం ప్రజా ఉద్యమాలలో ప్రజల గొంతుకగా ప్రజల పక్షాన నిలబడే యువజన శక్తి ఈ యువజన కాంగ్రెస్ నేడు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అప్రజా స్వామీక ప్రజా వ్యతిరేక విధానాలను నిరంతరం ఎండగడుతూ...ప్రజలను చైతన్య పరచడంలో క్రియాశీలక పాత్ర వహించడంలో యువజన కాంగ్రెస్ కి పెద్దపీట ఇప్పటికైనా ఎన్నికల కమిషన్ మోడీ చేతిలో ఒక కీలుబొమ్మలా మారి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విగాథం కలిగిస్తుంది ఈ విధానం ప్రజాస్వామ్యంపై గొడ్డలి వేటు లాంటిది ఇకనైనా ఎన్నికల కమిషన్ తన వైఖరిని మార్చుకోకపోతే ప్రజాస్వామ్యం ఈ దేశంలో ఉనికిని కోల్పోతుంది ఎన్నికల కమిషన్ యొక్క విధానాల పట్ల ప్రజల చైతన్యవంతులుగా నిలదీయాల్సిన అవసరం వచ్చింది ఇకపై జరిగే ప్రజా చైతన్య ఉద్యమాలలో యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ పక్షాన నిలవాలని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ జరగబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పక్షాన నిలబడి రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేసుకోవడం మనందరి బాధ్యత అని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు,మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్,మాజీ పట్టణ అధ్యక్షులు రేగు చంద్రశేఖర్,జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రేగు రమేష్,ఆలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూమండల మహేష్,కొల్లూరి వేణు,యువజన కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షులు కాంబోజి పరుశరాములు,యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూమండ్ల బంగారి,పంతంగి ఉదయ్,గజరాజు సురేష్,బాల్ద శ్రీశైలం,బుగ్గ సిద్దులు,జంగవెల్లి రాజశేఖర్,గవ్వల సిద్ధులు,కాంభోజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సౌర ఫలకాలు ఏర్పాటు





**- ఉపముఖ్యమంత్రి, ఫైనాన్స్, ప్లానింగ్,ఎనర్జీ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 09 (నిజం చెపుతాం) శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, సౌర విద్యుత్ వినియోగాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. జిల్లాల వారీగా ప్రభుత్వ భవనాల వివరాలు, నెలవారీ విద్యుత్ వినియోగం, బిల్లులను వారంలోగా సమర్పించాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఇతర శాఖ భవనాలపై కూడా సౌర ఫలకాలు అమర్చనున్నట్టు ఉపముఖ్య మంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, టీజీ రెడ్ కో ఎండి ఎల్. శ్రీనివాస్, ఏపిడి నాగవర్ధన్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కాఖీలకు రాఖీ కట్టి న్యాయం చేయమని కోరిన మహిళ




**- తాటికల్లు గ్రామంలో బాట పంచాయతీ**

నకిరేకల్ ఆగస్టు 9 ( నిజం చెపుతాం ) నకిరేకల్ మండలం తాటికల్లు గ్రామంలో ముచ్చపోతుల వెంకన్న అనే రైతు తన వ్యవసాయ బాయి దగ్గరకు వెళ్లే దారిలో వర్షం కారణంగా గుంటలు పడడంతో తన తోపాటు కొంతమంది రైతులతో కలిసి గుంటలలో మట్టి నింపుతుండగా అక్కడే ఉన్న జంగిరాల వెంకటయ్య అతని కొడుకు జంగిరాల రమేష్ ఇతర కుటుంబ సభ్యులతో కలిసి అకారణంగా దూషిస్తూ ముచ్చపోతుల వెంకన్న పై దాడి చేశారని తన భార్య ముచ్చపోతుల సరిత నకిరేకల్ పోలీస్ స్టేషన్లో పిటిషన్ ఇచ్చి సీఐ ఎస్ఐ లేనందున కానిస్టేబుల్ కు రాఖీ కట్టి తనకు తన భర్తకు న్యాయం చేయాలని కోరింది

# మతం దాచి పెళ్లి చేసుకుంటే పదేళ్ల జైలు

మతాన్ని దాచిపెట్టి మోసపూరితంగా వివాహం చేసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హర్యానా ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో 2022లో తీసుకొచ్చిన "మత మార్పిడి నిరోధక చట్టం" నిబంధనలను పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులకు తాజాగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా పెళ్లి పేరుతో జరిగే మోసపూరిత మత మార్పిడులకు అడ్డుకట్ట వేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.ఈ చట్టం ప్రకారం, ఎవరైనా తమ మతాన్ని దాచిపెట్టి వివాహం చేసుకున్నట్లు రుజువైతే, ఆ పెళ్లిని రద్దు చేస్తారు. అంతేకాకుండా, బాధ్యులైన వ్యక్తిపై చట్టపరంగా విచారణ జరిపి కఠిన శిక్ష విధిస్తారు. వివాహం కోసం మతం మారడం లేదా మార్పించడం కూడా ఈ చట్టం కింద నేరంగా పరిగణిస్తారు. బలవంతం, మోసం, ఒత్తిడి, ప్రలోభం లేదా డిజిటల్ మాధ్యమాల ద్వారా మత మార్పిడికి ప్రయత్నించినా కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించింది. అయితే, ఈ చట్టం యొక్క ఉద్దేశ్యం ప్రజల మత స్వేచ్ఛకు భంగం కలిగించడం కాదని, కేవలం మోసపూరిత, బలవంతపు మార్పిడుల నుంచి పౌరులను రక్షించడమేనని హోం శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి సుమితా మిశ్రా స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇంటి మొదటి బిల్లు అందజేసిన ఎమ్మెల్యే




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 09 (నిజం చెపుతాం) ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు రాజేశ్వరికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రభుత్వం తరఫున మంజూరైన మొదటి ఇందిరమ్మ ఇంటి బిల్లు చెక్కును అందించారు.ఈ సందర్భంగా లబ్ధిదారు రాజేశ్వరి మాట్లాడుతూ గత పదేళ్ల బీ అర్ యస్ పాలనలో ఇల్లు మంజూరు చేయాలంటూ ఎన్నోసార్లు అధికారులు చుట్టూ తిరిగిన పట్టించుకోలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేడు ఇందిరమ్మ ఇంటి పట్టా సర్టిఫికెట్ను నాకు పిలిచి అందజేశారని,ఇందిరమ్మ రాజ్యంలో నిజమైన నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఇల్లు నిర్మించుకుంటున్న తనకి మొదటి 1 లక్ష రూపాయల బిల్లును ఎమ్మెల్యేనే స్వయంగా వచ్చి అందజేయడం తనకెంతో ఆనందంగా ఉందని ఆమె ఎమ్మెల్యే మేఘారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, సింగల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, ఆగరం ప్రకాష్, రవి నాయక్, బాలకృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, మున్నూరు జయకర్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ యాదగిరి, క్యామ రాజు, శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయత అనురాగాల మధ్యన అన్నా చెల్లెలు అక్క తమ్ముడు అనుబంధాల పండుగ.



**- తరాలు మారిన తరగని ఆడపడుచుల అభిమానం.**

**- అదే మన తెలుగు ఇంటి రాఖీ పండుగ గొప్పతనం.**

తిరుమలా యపాలెం ఆగస్టు 9 నిజం చెప్పుతాం న్యూస్,, తిరుమలాయపాలెం మండలం వ్యాప్తంగా శనివారం రాఖీ పండుగ మహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ప్రతి కుటుంబంలోని బాధపడుతున్న ఆనందోత్సవాల నడుము తమ అన్న తమ్ములకు చేతికి రక్షాబంధనం కట్టి ఆడపడుచుల అభిమానాన్ని చాటుకున్నారు. తెలుగింటి ఆడపడుచుల సంప్రదాయబద్ధమైన తరాలు మారిన తరగని చిరునాముగా ఈ రాఖీ పండుగను రెండు తెలుగు రాష్ట్రాలలో ఘనంగా నిర్వహించుకుంటారు. తెలంగాణలో ప్రత్యేకంగా రాఖీ పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది తెలంగాణ పౌరుషాల పోటీగడ్డకు రాఖీ పండుగ రక్షాబంధనం కట్టిన ఆడపడుచులకు నిలువెత్తు అద్దంలో నిలుస్తుంది. చరిత్ర పుటలలో రాఖీ పండుగకు చాలా గొప్పతనం ఉంది ఆస్తుల కోసమో ఐశ్వర్యల కోసమో కాకుండా అనుబంధాల మధ్య అన్న చెల్లెలు ఆత్మీయత అనురాగాల మధ్య కుటుంబాలు సంతోషంగా గడపాలని ఇంటి ఆడబిడ్డలు ఇలివేలుపు దేవతలుగా అన్నల యొక్క అభిమానానికి రక్షణ కవచంగా ఉంటారని ప్రత్యేకత ఈ రాఖీ పండుగను గ్రామాలలో పెద్ద ఎత్తున జరుపుకుంటారు ప్రతి కుటుంబంలోనూ ఈ పండుగ ఆనవైతిని ప్రతి సంవత్సరం శ్రావణమాస పౌర్ణమి నాడు ఆనవాయితీగా జరుపుకుంటారు. చిన్న పెద్ద ముసలి ముతకని తారతమ్యం లేకుండా తెలుగింటి సంప్రదాయ బద్ధంగా ఈ రాఖీ పండుగను అక్కలు చెల్లెళ్లు అన్నదమ్ములకు రాఖీ పువ్వులు కట్టి రక్షబంధన్ యొక్క గొప్పతనాన్ని ఆడపడుచుల యొక్క విమానాన్ని కుటుంబాలలో నిలువెత్తు చూపిస్తూ ఉంటారు.

# మంత్రి పొంగులేటి ఆర్థిక చేయూత అందజేత

పాలేరు, ఆగస్టు 09 ( నిజం చెపుతాం న్యూస్) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణముల వలన మరణించిన ఎర్రబోయిన కోటమ్మ వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సొంత నిధుల నుండి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం మంత్రి ఆదేశానుసారం కోటమ్మ కుటుంబ సభ్యులకు నేలకొండపల్లి వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు చేతుల మీదుగా అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడాలి గోవిందరావు, సుర్దేపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు కడియాల శ్రీనివాసరావు, గరిడేపల్లి రామారావు, చట్టు వెంకటేశ్వర్లు, ఎస్. కె. లాల్ బాబా, మరియు గ్రామ పెద్దలు, కాంగ్రెస్



పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సోదర భావంతో మంత్రికి రాఖీలు

పాలేరు, ఆగస్టు 09 ( నిజం చెపుతాం న్యూస్ ) శనివారం ఖమ్మం క్యాంపు కార్యాలయం పండుగ వాతావరణంలో మెరిసింది. వివిధ హోదాల్లో ఉన్న మహిళలు, గృహిణులు రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి సోదర భావంతో రాఖీలు కట్టి శుభాకాంక్షలు అందించారు.“మీరు మా సోదరుడు మాత్రమే కాదు%ఔ% మా కుటుంబానికి అండ” అని పలువురు మహిళలు హృదయపూర్వకంగా పేర్కొన్నారు. మంత్రి కూడా స్నేహపూర్వకంగా పలకరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాల్లో శుభకార్యక్రమాలకు హాజరైన మంత్రి, అక్కడ కూడా మహిళల నుంచి రాఖీలు కట్టించుకున్నారు.



# ఎస్పీ కి రాఖీ కడుతున్న దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు

**- జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి**
**- అనురాగ,అనుబంధాల, ఆత్మీయతలను పంచే పండుగ రాఖీ**
**- ప్రేమ, నమ్మకం, రక్షణ అనే విలువలను గుర్తుచేసే పవిత్రమైన ఆచారం రాఖి పూర్ణమి**




భద్రాచలం ఆగస్టు 9(నిజం చెప్పుతం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారతీయ సంస్కృతిలో రాఖీ పండుగకు విశిష్టమైన స్థానం ఉందని, అనుబందాల పండుగగా రాఖీ పండుగను జరుపుకోవడం మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పేర్కొన్నారు.దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో కొత్తగూడెం క్లబ్ నందు జరిగిన ఆదివాసి దినోత్సవ కార్యక్రమంలో స్థానిక జిల్లా ఎస్పీ చేతులకు రాఖీలు కట్టి,శుభాకాంక్షలు తెలిపారు.దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు,రాఖీలు కట్టి, స్వీట్లు పంపిణీ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శ్రావణమాసంలో వచ్చే విశిష్టమైన పండుగ రాఖీ పండుగని అన్నారు. ఈ పండుగకోసం తోబుట్టువులంతా ఏడాదంతా ఎదురుచూస్తుంటారని, వీది నిర్వహణలో ఎంత దూరం ఉన్నప్పటికి కుటుంబ సభ్యులందరిని ఒక్కటి చేసి కుటుంబ బాంధ్యవ్యాంన్ని, బందుత్వాన్ని గుర్తు చేస్తుందన్నారు. రాఖీ పండుగ మన సమాజంలో ప్రేమ, నమ్మకం, రక్షణ అనే విలువలను గుర్తుచేసే పవిత్రమైన ఆచారమని, సోదర, సోదరీమణుల బంధాన్ని మాత్రమే కాకుండా పరస్పర గౌరవం, మానవతా భావన, సామాజిక ఐక్యతను బలపరుస్తుందన్నారు. ఈ సాంప్రదాయాన్ని కాపాడుకోవడం, యువతకు అందించడం మనందరి బాధ్యత. సోదరులు సోదరీమణుల రక్షణకే కాక, సమాజం మొత్తానికి రక్షకులుగా నివాలన్నారు. తనకు రాఖీ కట్టిన దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులకు, శుభాకాంక్షలు తెలిపారు.

# టిఆర్ఎస్(డి) పార్టీలో ప్రముఖుల చేరికలు

**- రాష్ట్ర అధ్యక్షులు: నరాల సత్యనారాయణ**



భద్రాచలం ఆగస్టు 9 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:టిఆర్ఎస్ (డి) పార్టీలో వివిధ జిల్లాల నుండి ప్రముఖులు చేరుతున్నారు. టిఆర్ఎస్ ( డి) ఒక ప్రత్యమ్నయ పార్టీగా భావించి, తమ రాజకీయ భవిష్యత్తుకు ఒక దిక్సూచిగా భావించినారు. తమ రాజకీయ భవిష్యత్తు టిఆర్ఎస్ ( డి) పార్టీ తోనే ముడిపడి ఉందని నాయకులు తెలియజేశారు. తమకు తప్పనిసరిగా అవకాశం కల్పించవలసిందిగా కోరినారు. ప్రతి నాయకుడు ఒక అత్యున్నత స్థితికి రావాలంటే దానికి తగినటువంటి రాజకీయ పార్టీ అవసరం చాలా ఉన్నది. టిఆర్ఎస్ (డి) రాజకీయ భవిష్యత్తు చాలా అత్యున్నతంగా ఉందని భావించారు కాబట్టే ఈరోజు పార్టీలో చేరాలి అనే ఒక నిర్ణయానికి వచ్చారు. వారి రాకను స్వాగతిస్తున్నాం. వారు పార్టీలో కష్టపడి ఉన్నత శిఖరాలకు వెళ్లాలని, పార్టీని కూడా అభివృద్ధి పందాలో నడిపించాలని కోరుకుంటున్నాను. ప్రముఖుల రాకను మనస్పూర్తిగా ఆహ్వానిస్తున్నాను. ప్రముఖులు పార్టీలో చేరడం చాలా సంతోషదాయకమని రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు. వారి రాజకీయ అనుభవాన్ని పార్టీకి పూర్తిస్థాయిలో ఉపయోగించి జిల్లా స్థాయిలో పార్టీని అభివృద్ధి పందాలోనడిపిస్తామని రాష్ట్రస్థాయిలో తెలియజేశారు.

# ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో యువజన కాంగ్రెస్ ముఖ్య పాత్ర

**- జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ గౌడ్**



నాగారం ఆగస్టు 09.నిజం చెపుతాం నాగారం మండలం నాగారం బంగ్లా ఎక్స్ రోడ్ చౌరస్తాలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ కే వలి ఆధ్వర్యంలో శనివారం నాడు జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ ఏర్పాటు లొ యువజన కాంగ్రెస్ పార్టీ ముఖ్య పాత్ర పోషించిందని వారు అన్నారు.యువకులు ఉత్సాహంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకట బిక్షం, భయం వెంకన్న, అనంతుల వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రతాప్, సోషల్ మీడియా ఇంచార్జ్ సాయికుమార్, బద్రి,సైదా, దశరథ, నాగరాజు, ఉపేందర్, సురేష్, గణేష్, నరేష్, భాషా మల్ల సందీప్. యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖి

భద్రాచలం ఆగస్టు 9(నిజంచెపుతాం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: రక్షాబంధన్ వేడుకలను భద్రాచల పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. సోదరుడు సంతోషంగా సంతోషంగా ఉండాలని సోదరి రాఖి కడుతుంది సోదరికి రక్షగా ఉంటాడని సోదరుడు వాగ్దానం చేస్తాడు అన్నా చెల్లెల అనుబంధం ప్రేమ అనురాగాలకి ప్రత్యేక రాఖీ పండుగని భద్రాచలం నిజం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు తెలిపారు రాఖీ పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు అన్నా చెల్లెలు ఆశీస్సులతో రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా చెల్లెలు ప్రేమానురాగాలతో అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగ జరుపుకుంటారని తెలిపారు నాకు నీవు రక్ష నీకు నేను రక్ష ఇద్దరము కలిసి దేశానికి రక్ష అనే సోదరి సోదర సోదరా భావంతో రాఖీ పండుగ ఉత్సవాహంగా జరుపుకోవాలని ఆయన కోరారు.



# ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా.

భద్రాచలం ఆగస్టు 9 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో మార్కెట్ సెంటర్ లో గల మన్యం వీరుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ నాయకులు మానే రామకృష్ణ మాట్లాడుతూ ఆదివాసులందరికీ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, ప్రపంచం మన వరకు ఆదివాసిలే మూలమని ఆదివాసీ హక్కులు చట్టాలు కాపడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్,అయినాల రామకృష్ణ మహిళ విభాగం




అధ్యక్షురాలు కావూరి సీతామహాలక్ష్మి, కార్మికులభాగం నాయకులచిట్టి మల్ల అనిల్ కుమార్, ఆటో రావూరి రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లబోల్లి మాటలతో మాయ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**- చేన్లకు మట్టి రోడ్స్ ఇందిరమ్మ ఇండ్లు పేరుతో మాయ మాటలు**
**- ఎమ్మెల్యే సమక్షంలో తిరిగి సొంత గూటికి చేరుకున్న బారస నాయకులు**
**- బారస పార్టీ నుండి ఎవ్వరు వెళ్లడం లేదు**
**- బారస నాయకులు**



తలమడుగు ఆగస్టు 09( నిజం చెపుతాం ప్రతినిధి ): రోడ్డు ఇస్తాం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం అని కల్లా బొల్లి మాటలు చెప్పి తమ బారస నాయకులను కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ లో నిన్న బలవంతంగా చేర్చుకున్నరని బారస నాయకులు ఆరోపించారు నిన్న కాంగ్రెస్ పార్టీ లో దేవాపూర్ గ్రామనికి చెందిన మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్ మరియు ఇతర కొంతమంది నాయకులు కార్యకర్తలు తిరిగి ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఆధ్వర్యంలో సొంత గూటికి బారస పార్టీ లో చెరారు ఈ సందర్బంగా బారస నాయకులు మాట్లాడుతూ బారస పార్టీ నాయకులకు కార్యకర్తలకు తలమడుగు మండల కాంగ్రెస్ నాయకులు మీ చేన్లకు మట్టిరోడ్స్ మరియు ఇందిరమ్మ ఇండ్లు కావాలంటే మా నాయకునితో చెప్పి ఇప్పిస్తామని చెప్పడంతో వారి మాయ మాటలు నమ్మి వారి కార్యాలయానికి వెళితే వీళ్ళ అభిప్రాయాలు తీసుకోకుండా వీరిని అడగకుండా బలవంతగా కాంగ్రెస్ పార్టీ కండువాలు వేశారాని ఆరోపించారు బారస పార్టీ నాయకులు కార్యకర్తలు మా పార్టీ లో జాయిన్ కావడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు టీవీ మరియు పేపర్స్ లో ఇవ్వడం సిగ్గుచేటు మరియు ఇది వారి రాజకీయ దిగజారుడు తనానికి పరాకాష్ట అన్నారు అదే నాయకులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షములో తిరిగి బారస పార్టీ లో జాయిన్ కావడం జరిగింది. అని తెలిపారు ఈ కార్యక్రమం లో బారస నియోజకవర్గ అధికార మెట్టె కిరణ్ కుమార్ మండల కన్వీనర్ తోట వెంకటేష్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు దేవాపూర్ మాజీ సర్పంచ్ అబ్దుల్లా యువ నాయకులు పిడుగు అభిరామ్ రెడ్డి దేవాపూర్ మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్ మైనారిటీ నాయకులు షైక్ సిలర్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు

# షాద్ నగర్‌లో భాగ్యనగర్ కాలనిలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

**- ఎమ్మెల్యే చేతుల మీదుగా ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం**



షాద్ నగర్ ఆగస్టు 9 (నిజం చెపుతాం)బీ భాగ్యనగర్ కాలనీలోని పెద్దమ్మగుడి ప్రాంగణంలో కొత్తగా ఏర్పాటు చేసిన 100 %ఖవా% ట్రాన్స్ఫార్మర్ ను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శనివారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ %-% “ఈ కాలనీలోని ప్రజలు చాలాకాలంగా తక్కువ వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని నా దృష్టికి వచ్చింది. ప్రజల అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశాం. ప్రజల సంక్షేమమే మా కాంగ్రెస్ పార్టీ లక్ష్యం” అని పేర్కొన్నారు.తరువాత కాలనీ వాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో ఏఈ వినోద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కొంకళ్ళ చెన్నయ్య, చెంది తిరుపతి రెడ్డి, జమాల్పూర్ చందూలాల్ , తంగేడాపల్లి శంకర్, కత్తి చంద్రశేఖర్, మేకల వెంకటేష్, ఖదీర్, కట్ట వెంకటేష్ గౌడ్, భూషం నరేష్, విశ్వర్ధన్ రెడ్డి, గోదా మాధవులు, రాజమణి జగదీష్, రాజమోని రాజు, మోనప్ప, వాసు, శ్రీధర్ వర్మ, యాదయ్య, మధు, అశోక్, బచ్చల నరేష్, యూసఫ్, ఇబ్రహీం, మంగ మధు, మంగ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా వ్యవసాయధికారి కార్యాలయం

తలమడుగు ఆగస్టు 09( నిజం చెపుతాం ప్రతినిధి ) : తలమడుగు మండల కేంద్రం లో గల మండల వ్యవసాయ అధికారి కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది ఆ కార్యాలయానికి వెళ్లాలంటేనే భయం వేస్తుంది కింది అంతస్తులో ప్రాథమిక వ్యవసాయ కోపరేటివ్ సొసైటీ వారి ఎరువులు ఉండగా పైన మండల వ్యవసాయ అధికారి కార్యాలయం కొనసాగుతుంది పైకి వెళ్లే మెట్ల మార్గం పూర్తిగా కూలిపోయింది భవనం నిర్మించి చాలా ఏళ్ళు అవ్వడం అలాగే అవసరం అయినా మరమ్మతులు నిర్వహించక పోవడం వల్ల ఆ భవనం శిథిలావస్థకు చేరింది చెట్ల కొమ్మలు ఎప్పుడు భావనము పైన విరిగి పడుతాయో తెలియకుండా ఉ




ంది ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్యాలయనీకి మరమ్మతులు నిర్వహించాలని పలువురు కోరుతున్నారు

# ఘనంగా అయ్యప్ప స్వామి మొదటి వార్షికోత్సవం





**- అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించన.**

**- లింగాల అయ్యగారు"**

నేరేడుచర్ల, ఆగస్టు 9 /నిజం చెపుతాం న్యూస్:శ్రీ ధర్మశాస్త్ర హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మొదటి వార్షికోత్సవ సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప ఆలయంలో శనివారం ఘనంగా నిర్వహించుకున్నాం. స్వామివారికి అభిషేకాలు హెూమాలు" లింగాల అయ్యగార్లచే" నిర్వహించడం జరిగింది. అభిషేకాలు హెూమాలు అనంతరం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి దంపతులు, కొణతం చిన్న వెంకటరెడ్డి, నాగండ్ల శ్రీధర్, కొణతం చిన్న సీతారాం రెడ్డి, నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్, కొణతం సత్యనారాయన రెడ్డి, , మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, మన్యం దుర్గారావు,యారవ సురేష్, వెంకట రమణారెడ్డి, దొంతి రెడ్డి కరుణాకర్ రెడ్డి, చింత కుంట్ల పూర్ణచంద్రారెడ్డి , కొణతం శివ చరణ్ రెడ్డి,పేరబోయిన వీరయ్య, లక్ష్మారెడ్డి , కట్ట గణేష్ రెడ్డి చిన్న పల్లి శ్రీనివాస్ , శ్రీనివాస్ , పొనుగోటి జంగయ్య, శ్రీనివాసరావు, సప్పిడి నాగిరెడ్డి, ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి కసిరెడ్డి రాంరెడ్డి ఖమ్మం సీతారాం రెడ్డి, కనకా రెడ్డి, వీరారెడ్డి, షావయ్య , , రాంబాబు అయ్యప్ప స్వామి భక్తులు మహిళలుతదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులచే రాఖీ కట్టించే హెల్మెట్ పంపిణీ కార్యక్రమం



నేరేడుచర్ల, ఆగస్టు 9/ : నిజం చెపుతాం న్యూస్: రాఖీ పౌర్ణమి వేడుకులను పురస్కరించుకోని శనివారం బీఆర్ఎస్ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల చౌరస్తా వద్ద చిన్నారులతో వాహన దారులకు రాఖీ కట్టించి చేతికి గులాబీ ఇచ్చి హెల్మెంట్లను కానుకగా అందించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రతిరోజు సుమారు 400 మందికి పైగా వాహనదారులు రోడ్డు ప్రమాదంలో మరణించారని, రోడ్డు భద్రతను ప్రోత్సహించడానికి రాఖీ సంప్రదాయాన్ని తిరిగి వ్రాయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. మన సోదరులు భ్రదత కోసం చేతులు కలుపుదాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఒంటెద్దు పిచ్చిరెడ్డి. లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు జీలకర్ర రామస్వామి, రాం సైదులు, ఇంతియాజ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను, నాగుల్ మీరా, జింకల బాస్కర్, తకెళ్ళ నాగార్జున, సుబ్బారెడ్డి, ఫిలిఫ తదితరులు ఉన్నారు.

# అన్నా -చెల్లెలు అనుబంధంనికి రాఖీ పండుగ



**- సాంప్రదాయ సిద్ధంగా రాఖీ పండుగ వేడుకలు.**

నేరేడుచర్ల, ఆగస్టు 9/నిజంచెపుతాం న్యూస్ : అన్నా చెల్లెల అనురాగానికి ప్రతీక అయిన రాఖీ పండుగను శనివారం మండల వ్యాప్తంగా అత్యంత సాంప్రదాయ సిద్ధంగా జరుకున్నారు. ఈ సందర్భంగా సుదూర ప్రాంతం నుండి వచ్చిన అక్కా చెల్లెలు అన్న తమ్ముళ్లకు రాఖీలు కట్టి మిటాయిలు తినిపించారు. అనంతరం వారు ఇచ్చిన కానుకలను సంతోషంగా స్వీకరించారు. రాఖీ పౌర్ణమి పండగ రావడంతో ఆడపడుచులురాగా గృహాలన్నీ సందడిగా కనిపించాయి. రాఖీల విక్రయ దుకాణాలు, మిఠాయి దుకాణాల వీధులు మహిళలతో కిటకిటలాడాయి. రాఖీ పండుగ సందర్భంగా తమ తోబట్టువులను కలుసుకొని రాఖీ కట్టంతో మహిళలు అనందం వ్యక్తం చేశారు.

# కల్లు గీత కార్మిక సంఘం మండల కమిటీ ఎన్నిక





**- సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు**

నాగారం ఆగస్టు 09.నిజం చెపుతాంనాగారం మండల కేంద్రంలోని శనివారం కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మొగుళ్ళ మహేష్, ప్రధాన కార్యదర్శిగా బుర్ర ఎల్లగౌడ్, గౌరవ అధ్యక్షులుగా బాలగాని మురళి, సోషల్ మీడియా మండల కన్వీనర్ నాతి మధుగౌడ్, ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడి హక్కులు సాధిస్తామని గీత కార్మికులకు ఇవ్వాల్సిన ఎక్స్రేషియా,పెన్షన్స్, బైకులు,సేఫ్టీమోకులు ఇవ్వాలని తమ శక్తి వంచన లేకుండా గీత కార్మికుల సంక్షేమం కోసంపాటుపడతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. మమ్మల్ని ఎన్నుకొనుటకు సహకరించిన కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కమిటీకి మండల కమిటీకి అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తుల జనార్ధన్, బాలగాని రేణుక, ఆకుల నాగయ్య, బండి ఉప్పులయ్య, పొదిల లింగయ్య, లోడే రవి గౌడ్, నాతి ఉపేందర్, ఎరుకల వీరన్నగౌడ్,చిత్తలూరు వెంకటయ్య, మోల్కాపురి అవిలయ్య, తదితరులు పాల్గొన్నారు

# అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల ఆప్యాయతకు ప్రతీక రక్షాబంధన్...



గండిపేట్, ఆగస్టు 09 (నిజం చెపుతాం): అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్లు ఆప్యాయతకు ప్రతీక రక్షాబంధన్. రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని శనివారం అన్న కు చెల్లెల్లు, తమ్ముళ్లు కు అక్కలు రాఖీ కట్టి సోదర భావాన్ని వ్యక్తం చేశారు. నేను మీకు రక్ష... మీరు నాకు రక్ష... మనమందరం దేశానికి, ధర్మానికి, సంస్కృతికి రక్ష అని బిజెపి బిజెవైఎం నాయకుడు పూర్ణచందర్రావు ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు



ఆగస్టు 9 సూర్యపేట నిజం చెప్పుతా%శీ% న్యూస్ సూర్యాపేట డిఎస్పి ప్రసన్న కుమార్సూర్యాపేట జిల్లా కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డిఎస్పి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఎవరైనా వ్యభిచారం.జూదం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు,పట్టణం లోని ఆర్వి హాస్పిటల్ పక్కన శ్రీశ్రీ నగర్ లో కొందరు వ్యక్తులు నామ సైదులు అనే వ్యక్తి ఇంటిని స్థావరంగా చేసుకొని జూదం ఆడుతున్నట్లు పక్కా సమాచారంతో పోలీసులు దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు, 8 మందిని అరెస్టు చేసినట్లు వారి వద్ద నుండి 42 వేల నగదు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు జిల్లాలో ఎవరైనా బహిరంగంగా మద్యపానం చేసిన, జూదం, వ్యభిచారం,రాత్రి వేళల్లో ఆకతాయిలో పట్ల పోలీసులు ప్రత్యేక నిఘ ఉంచినట్లు తెలియజేశారు.

# రాఖీ పండుగ అన్నాచెల్లెల్ల అనుబంధానికి ప్రతీక



ఆగస్టు 9 సూర్యాపేట నిజం చెపుతాం న్యూస్ బాల సదన్ భవన్ లో రాఖీ పండుగ వేడుకలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ రాఖీ పండుగ అన్నాచెల్లెల్ల అనుబంధానికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శనివారం బాలభవన్ లో చిన్నారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాఖీ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా బాలసదన్ లోని చిన్నారులు కలెక్టర్ కి రాఖీలు కట్టి, ఆప్యాయత పంచుకున్నారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు బాగా చదివి ప్రయోజకులుగా ఎదగాలని ఆకాక్షించారు. ఏమైనా సమస్య లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. 2 నెలలో నూతన చిల్డ్రన్ హెూమ్ పూర్తి అవుతుందని తెలిపారు.కలెక్టర్ చిన్నారులకు డ్రస్ లు, రైన్ కోట్స్, పెన్నులు, లూడో, చెస్, షటిల్ ఆట వస్తువులు మిఠాయిలు, బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా బాల సంరక్షణ అధికారి రవి, సూపరిటీడెంట్ మంగాతాయమ్మ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోదరి సోదరా అనుబంధాల రక్షా బంధన్



తలమడుగు ఆగస్టు 09( నిజం చెపుతాం ): మండల కేంద్రం తో పాటు అన్ని గ్రామాల్లో రక్షా బంధన్ వేడుకలు నిర్వహించారు వయస్సు తో సంబంధం లేకుండా సోదర సోదరిమనులకు పవిత్రమైన పండగ రాఖి పండగ ప్రేమ ఆప్యాయత అనురాగం అనుబంధం అన్నింటిని కలిపే బంధమే రక్త సంబంధం తమకు వచ్చే ప్రతి కష్టం లోను సోదరుడు తమకు వెన్నంటే తోడు ఉంటాడు అనే దానికి గుర్తు ఈ రాఖి పండగ హద్దులు లేని ప్రేమకు వెలకట్టలేని అన్న చెల్లమ్మ విలువ కు ఈ పండగ ఒక చిహ్నం గా ఉంటుంది రాఖి అంటే కేవలం ఒక దారం కాదు సోదరికి అన్ని వేళల్లో నేను రక్షణ గా ఉన్నాను అనే భరోసా సోదరులకు రాఖి కడుతూ చిన్నతనం లో తాము చేసిన అల్లరిని కలసి మెలసి చేసిన పనులను వారి ఒకరి మీద ఒకరికి గల ప్రేమని అనురాగాన్ని తలచుకుంటూ తమ సోదరుడు తన జీవితం లో ఉన్నతంగా జీవించాలని కలకాలం సంతోషం గా ఉండాలని సోదరీమణులు దివిస్తూ అకాంక్షిస్తారు సోదరి సోదరుల ప్రేమకు వయస్సు తో సంబంధం లేదు చిన్ననాటి నుండి పండు ముసలి వరకు తమ సోదరి బాగుండాలని సోదరుడు ఆ భగవంతుడుని ప్రార్థిస్తే సోదరుడు చల్లగా కుటుంబ సభ్యులతో జీవించాలని సోదరి కోరుకుంటుంది

# సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి జన్మదిన వేడుకలు



మునుగోడు ఆగష్టు 09 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సతీమణి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# సత్కళావాహిని కళామందిరంలో శ్రీనివాసుని పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా అంబరాన్ని తాకినాయి..









కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 9 :-కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక సత్కళావాహిని భక్తి రస సంస్థ నందు శ్రీ వెంకటేశ్వర స్వామి పుట్టినరోజు వేడుకలు ఘనంగా శ్రీనివాసుని పుట్టిన శ్రావణ నక్షత్ర ప్రీతికరమైన రోజు వెంకటేశ్వర స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. సత్కళావాహిని కళామందిరంలో భాగవత సప్తాహం కార్యక్రమం లో భాగంగా ఇ.వి.కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారీ ఎత్తున ఏడు రోజులు పాటు యతేంద్ర సేవా 185వ భాగవత సప్తాహం కార్యక్రమం సత్కళావాహిని వెంకటేశ్వర స్వామి యొక్క జన్మదినం పురస్కరించుకుని ప్రారంభమైంది. శ్రీకృష్ణ అష్టమి వరకు ఏడు రోజులు పాటు జరుగునని ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వాహకురాలు రమణమ్మ శ్రీమతి లలిత 50 మంది మొదటి రోజు కార్యక్రమంలో పాల్గొన్నారు సత్కళావాహిని అధ్యక్షులు గోపాల నరసరాజా నిర్వాహకులు డాక్టర్ ఇ.వి. కృష్ణమాచార్యులు, కె.రామామ్, సత్కళావాహిని ప్రోగ్రాం ఇంచార్జ్ కుంజికా లక్ష్మి ,పి. సూర్యనారాయణ మూర్తి శ్రీమతి సరోజ దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయినారు. యావన్మంది భక్తులుకి ఆహ్వానం పలుకుతున్నమనీ తెలిపారు. సత్కళావాహిని భక్తి రస సంస్థ నందు శ్రీ వెంకటేశ్వర స్వామి పుట్టినరోజు వేడుకలు ఘనంగా శ్రీనివాసుని పుట్టిన శ్రావణ నక్షత్ర ప్రీతికరమైన రోజు వెంకటేశ్వర స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. సత్కళావాహిని భక్తి రస సంస్థ నందు శ్రీ వెంకటేశ్వర స్వామి పుట్టినరోజు వేడుకలు ఘనంగా శ్రీనివాసుని పుట్టిన శ్రావణ నక్షత్ర ప్రీతికరమైన రోజు వెంకటేశ్వర స్వామి దర్శనానికి భక్తులుపోటెత్తారు.సత్కళావాహిని కళామందిరంలో భాగవత సప్తాహం కార్యక్రమం ఇ.వీ.కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# లంచగొండి అధికారులపై "వార్" ప్రకటించాల్సిందే !



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 9 :- ఏపీ గిరిజన సంక్షేమశాఖ ఈఎన్సీ రిటైర్మెంట్ కు వారం రోజులు ఉండనగా కోట్లలో లంచాలు తీసుకుంటూ దొరికిపోయారు. ఆయన అంతకు ముందు రెండు సార్లు దొరికిపోయారు. అయినా మరోసారి కీలక పొజిషన్ లోకి వచ్చి లంచాలు తీసుకుంటున్నారు. దొరికాడు కాబట్టి ఆయన ఒక్కడు దొంగ. కానీ దొరకని వాళ్ల సంగతేమిటి ?. వారంతా నిజాయితీ పరులైపోతారా ?. ఇలాంటి వారిపై యుద్ధం ప్రకటించాల్సి ఉంది. ప్రజల్ని ఇలాంటి పీడకుల నుంచి రక్షించాల్సి ఉంది. ఇటీవల తెలంగాణలో కాళేశ్వరం నిర్మాణంలో పాలు పంచుకున్న అధికారుల ఇళ్లల్లో సోదాలు చేస్తే .. బహిరంగ మార్కెట్లో ఒక్కొక్కరికి వెయ్యికోట్ల కు తక్కువ కానంత విలువైన ఆస్తులు బయటపడ్డాయి. కర్ణాటకలో ఓ ప్యూన్ కు వంద కోట్ల ఆస్తులు బయటపడ్డాయి. ఏపీలో స్వయంగా తన కార్యాలయంలోనే పాతిక లక్షలు లంచం తీసుకుంటూ ఈఎన్సీ దొరికాడు. గతంలో ఎంతో మంది అధికారులు వందల కోట్ల అక్రమాస్తులతో పట్టుబడ్డారు. ఇప్పటికీ కీలక స్థానాల్లో ఉన్న వారి ఆస్తులను ఆరా తీస్తే.. ఆ ఆస్తులు ఎలా వచ్చాయో కనిపెట్టడం ఏ మాత్రం కష్టం కాదు.

### అవినీతి పరుల కోసం జల్లెడ పట్టాలి !...

ఉద్యోగులు అవినీతికి పాల్పడటం అత్యంత తీవ్రమైన విషయం. వారు ప్రజాధనాన్ని జీతంగా తీసుకుంటున్నారు. ప్రజల కోసం చేయాల్సిన పనులకు మళ్లీ వారి దగ్గర లంచాలు తీసుకుంటున్నారు. ప్రజా ధనంతో చేపట్టే పనుల్లో పర్సంటేజీలు తీసుకుంటున్నారు. కాంట్రాక్టర్లు క్వాలిటీ లేకుండా కట్టేందుకు కారణం అవుతున్నారు. ఇదంతా ప్రజాద్రోహమే అవుతుంది. ఇలాంటి వారు ప్రతి వ్యవస్థలోనూ ఉన్నారు. వీరందర్నీ పట్టుకునేందుకు ఏసీబీ ప్రత్యేకంగా యుద్ధం ప్రకటించాల్సిన అవసరం పడింది. అవినీతి ఆరోపణలు ఉన్నాయా లేవా అన్నది కాకుండా.. సర్వీసులో.. డబ్బులు సంపాదించుకునే ప్రతీ పోస్టులో పని చేసిన వారందరి ఆస్తులపై ఆరా తీసి అక్రమాస్తులు వెలికి తీయాల్సిందే.

### లంచం తీసుకుంటూ దొరికితే ఎందుకు క్షమిస్తున్నారు ?..

ఉద్యోగానికి ద్రోహం చేసి లంచం తీసుకుంటూ దొరికితే.. చట్టాలు ఉపేక్షిస్తున్నాయి. మహా అయితే కొన్ని రోజులు పక్కన పెట్టి మళ్లీ పోస్టింగ్ ఇస్తున్నారు. మళ్లీ వారు సంపాదనలో పడిపోతున్నారు. ఇలాంటి చట్టాలను బలోపేతం చేయాలి. లంచాలు తీసుకుంటే వెంటనే డిస్మిస్ చేసేసే విధంగా చర్యలు ఉండాలి. అప్పుడే కాస్త భయపడతారు. భయం లేనప్పుడు సంపాదించుకుంటే తప్పేమిటని వాదిస్తారు. ఇలాంటి వారిని ఉపేక్షించడం వ్యవస్థల తప్పే.. ముఖ్యంగా రాజకీయ వ్యవస్థ తప్పు.

# ఆడపడుచులకు అన్నలా అండగా ఉంటా





### - కార్మిక శాఖ మంత్రి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో...ఆగస్టు 9...నిజం చెపుతాం న్యూస్...ప్రజా జీవితంలో వేసే ప్రతి అడుగుల్లో ఆడపడుచులకు అన్నలా అండగా నిలిచి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురంలోని రాజగోపాల్ థియేటర్ కళ్యాణ మండపంలో నియోజకవర్గంలోని మహిళలు ఆధ్వర్యంలో జరిగిన రక్షాబంధన్ వేడుకల్లో మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళల సమక్షంలో కేకు కట్ చేసి తెలుగింటి ఆడపడుచులందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ....సోదరీ, సోదరుల మధ్య ఆత్మీయతలు, అనురాగాలకు ప్రతీకగా నిలిచే పండుగ రక్షా బంధన్ అని అన్నారు. సోదర భావానికీ సహెూదర తత్వానికీ సోదర, సోదరీమణుల బంధానికీ తార్కాణంగా నిలుస్తోందని, జీవితాంతం ఒక సోదర బంధం అండగా ఉండాలని ఆడబిడ్డలు కోరుకునే పండుగ అని అన్నారు. తమ సోదరుల జీవితాల్లో విజయాలు కలగాలని మహిళా మూర్తులందరు ఆకాంక్షిస్తారని, రక్షాబంధన్ పండుగ మన సంస్కృతీ సంప్రదాయానికీ సంబంధిత ఔన్నత్యానికీ నిదర్శనమని తెలిపారు. మహిళా సాధికారత సాధించేందుకు, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే సమగ్ర చర్యలు తీసుకుందని, పటిష్ట ప్రణాళికలు అమలు చేస్తోందన్నారు. మహిళల స్వయం ఉపాధి కోసం రామచంద్రపురం లో త్వరలోనే పలు శిక్షణలు ఇస్తామన్నారు. సామాజిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో విస్తృత అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం దృఢ నిశ్చయంతో పనిచేస్తుందని మంత్రి తెలిపారు. ఏనాటి బంధమో తెలియదు కానీ ఇంతమంది ఆడపడుచులు నా క్షేమం కోరుకోవడం పూర్వజన్మ సుకృతం అన్నారు. మహిళల సంక్షేమం కోసం దీపం పథకం, తల్లికి వందనం విజయవంతంగా అమలు చేశామన్నారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మహిళ లోకానికి స్వాతంత్ర దినోత్సవ కానుకగా అందిస్తున్నామన్నారు. ఈ ప్రజా జీవితంలో వేసే ప్రతి అడుగులో ఆడపడుచులకు అండగా నిలిచి, వారి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం మహిళలు మంత్రి సుభాష్ కు రాఖీలు కట్టి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మి, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ,మహిళా నాయకురాళ్లువైట్ల గజలక్ష్మి, దమ్మలపాటి విజయలక్ష్మి, బళ్ళ లక్ష్మి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# సోదరభావాన్ని చాటిన మాజీ ఎమ్మెల్యే అనంత లక్ష్మి

### - కార్యకర్తలకు, నాయకులకు రాఖీ కట్టిన మాజీ ఎమ్మెల్యే "పిల్లి"



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) ఆగస్టు 9 :- రాఖీ పండుగ సందర్భంగా కాకినాడ రూరల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి తమ నివాసం వద్ద నియోజక వర్గ కార్యకర్తలకు, నాయకులకు రాఖీలు కట్టి సోదరభావాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..."రాఖీ పండుగ సోదర%-%సోదరీల మధ్య ఉన్న ప్రేమ, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఇది కేవలం ఆచారం మాత్రమే కాదని, మన సామాజిక విలువల ప్రతిబింబమని మనమంతా ఒకే కుటుంబంగా భావించి, ఒకరినొకరు కాపాడుకునే భావన పెంపొందించుకోవాలన్నారు. ఈ పండుగ ఐక్యత, విశ్వాసం, గౌరవం పెంపొందించే వేదిక అని.. రాజకీయాలు, అభిప్రాయ భేదాలు పక్కన పెట్టి, మానవీయ బంధాలను కాపాడుకోవాలన్నారు. రాఖీ కట్టించుకున్న కార్యకర్తలు, నాయకులు కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి ఆచారాలు సమాజంలో సాన్నిహిత్యం పెంచుతాయని వారు పేర్కొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం..



బాపట్ల (నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ లో కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్స కాలంలో బాపట్ల నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా జరుగుతున్నాయని,బాపట్ల నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు పాలన కొనసాగుతుందని, మంచి చేయకపోయినా పర్లేదు,చేసే వ్యక్తులకు సహకారంగా ఉండాలని,గత వైసీపీ పాలనంత ధనార్జన ధ్యేయంగా ఉండేదని, కూటమి ప్రభుత్వంలో తప్పకుండా ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని,ప్రతి పేదవాడి పక్షాన కూటమి ప్రభుత్వం ఉంటుందని వైసిపి మునిగిపోయిన పడవ అని, ఒక్కసారి వైసీపీ పార్టీకి అవకాశం ఇచ్చినందుకే రాష్ట్రం అల్లకల్లాలం చేయడం జరిగిందని, జగన్మోహన్ రెడ్డి ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని బాపట్ల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆంధ్రేయ తెలియజేశారు

# విజయవంతంగా మిడ్ డే మీల్ యూనియన్ జిల్లా మహాసభ





ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)ఆగష్టు 9..నిజం చెపుతాం న్యూస్..సిఐటియు అనుబంధమైన మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా మహాసభ శనివారం రామచంద్రాపురం పట్టణం స్టాలిన్ భవనం నందు జరిగింది. ఈ సందర్భంగా మిడ్ డే మీల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సత్యవేణి మాట్లాడుతూ....అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మిడ్ డే మీల్ కార్మికుల సమస్యలపై ఇటీవల నిరంతర పోరాటాలు చేసామని పేర్కొన్నారు. సమస్య పరిష్కారానికి శాయశక్తుల కృషి చేసామని తెలిపారు. భవిష్యత్ లో మిడ్ డే మిల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర సంఘం పిలుపును ఆచరిస్తూ మిడ్ డే మీల్ యూనియన్ ని బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. ఇటీవల జిల్లాలో మిడ్ డే మిల్ యూనియన్ ని విచ్ఛిన్నం చేసేలా సిఐటియులో కొంతమంది ప్రయత్నించడం దురదృష్టకరమన్నారు. ఈ నేపథ్యంలో కొంతమంది నాయకత్వం తనపై వ్యక్తిగతమైనటువంటి దూషణలు చేస్తూ అవాస్తవమైన ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిడ్ డే మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ అనుమతి లేకుండా, అలాగే జిల్లా కార్యదర్శి అయిన తనకు సమాచారం ఇవ్వకుండా కొందరు సిఐటియు యూనియన్ లోని వ్యక్తులు మిడ్ డే మీల్ సంఘం మహాసభలు జరిపి కమిటీ వేశారని, అయితే ఆ కమిటీని తాము అంగీకరించేదిలేదని ఆమె వ్యాఖ్యానించారు. అసలైన సిఐటియు అనుబంధ సంఘం తమదేనని పునరుద్ఘాటించారు. సంఘం ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సంక్షేమం కోసం పనిచేస్తామన్నారు. ఇకపై ఎవరైనా తనపై లేదా సంఘం పై వ్యక్తిగతమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని పేర్కొన్నారు. అవసరమైతే చట్టపరంగా ముందుకు వెళ్తామని ఆమె తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం సిఐటియు అనుబంధం నూతన జిల్లా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది నూతన జిల్లా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా భవాని కె.సత్యవేణిట్రెజరర్ గా త్రివేణి, కమిటి సభ్యులు గా విజయలక్ష్మి,మహలక్ష్మి,సీత తదితరులను మహాసభ ఎన్నుకోవడం జరిగిందని ఆమె ప్రకటించారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో రాబోయే కాలంలో పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని అలాగే మిడ్ డే మిల్ కార్మికులకు అనుబంధంగా ఉన్నటువంటి శానిటేషన్ వర్కర్ల జిల్లా మహాసభ కూడా త్వరలో నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

# పారిశుధ్యంపై పర్యవేక్షణ కరువు

### - డ్రైనేజీలలో చెత్త కుప్పలు
### - పట్టించుకోని అధికారులు



మచిలీపట్నం, ఆగస్టు 9, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో పారిశుధ్యం పడకేసింది. అధికారుల పర్యవేక్షణ లేకపోవటంతో పారిశుధ్యం గాడి తప్పుతోంది. అధికారుల మాటలకు చేతలకు మధ్య పొంతన ఉండటం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాధ్యతగా పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. అంతర్గత డ్రైనేజీలతో పాటు ప్రధాన డ్రైనేజీలు సైతం ఘోరంగా వుంటున్నాయి. చెత్త పేరుకు పోయి,అధ్వాన్నంగా కనపడుతున్నాయి. ముఖ్యంగా రైతు బజారు వద్ద ఉన్న ప్రధాన డ్రైనేజీలో పెద్ద ఎత్తున చెత్త కనపడుతోంది. ఈ డ్రైనేజీ వెంబడి పెద్ద సంఖ్యలో చిరు వ్యాపారస్తులు వివిధ రకాలైన వ్యాపారాలు సాగిస్తున్నారు. పాడై పోయిన పండ్లను,కూరగాయలను ఈ డ్రైనేజీ లోనే పారేస్తున్నారు. వ్యాపారులు నిర్లక్ష్యంగా,బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తూ పనికిరాని వాటిని డ్రైనేజీలో పారేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అందులో వాస్తవం లేకపోలేదు. ప్రతి రోజు చెత్త సేకరించే నగర పాలక సంస్థ వాహనాలు వస్తున్నాయి. వాటిలో పనికి రాని వస్తువులను,చెత్తను వేయవచ్చు. అటు వంటి అవకాశం ఉంది. దానికి తోడు డ్రైనేజీని శుభ్రం చేయడానికి అవకాశం లేనివిధంగా చిరు వ్యాపారస్తులు పాగా వేసేస్తున్నారు. ఇటీ %ఝుశ్రీఝ% కాలంలో ఆక్రమణలు తొలగించేటప్పుడు రోడ్డు మీదకు వచ్చేసిన ఆక్రమణలను నగర పాలక సంస్థ అధికారులు తొలగించారు. దానితో బస్టాండు సెంటర్ నుండి జిల్లా కోర్టు సెంటర్ వరకు ఉన్న రోడ్డు గతంలో కంటే కూడా విశాలంగా కనిపించింది. కానీ అది మూడునాళ్ల ముచ్చటగా మారిపోయింది. తిరిగి యధా ప్రకారం డ్రైనేజీ వెంబడి వ్యాపార సముదాయాలు వెలిశాయి. దీనితో డ్రైనేజీలో చెత్త పేరుకు పోవటం ప్రారంభ మయ్యింది. పారిశుధ్య సిబ్బంది పట్టించుకోవటం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కానీ చిరు వ్యాపారస్తులు కొందరు చెత్తను డ్రైనేజీలో పారేస్తుండటంతో మురుగు నీరు పారుదలలో ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఒక్కొక్క సారి మురుగు వాసన వేస్తోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో నగర పాలక సంస్థ అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల (నిజం చెపుతాం) ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఇ.టి.సి హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఖీ పౌర్ణమి సందర్భంగా ఒక సోదరి,ఆదివాసీలు ఆప్యాయంగా అన్నా అని పిలుస్తూ ఎమ్మెల్యే గారికి రాఖీ కట్టి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:-ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఆదివాసుల సాంస్కృతిక జీవనాన్ని, హక్కులను పరిరక్షించాలనే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి నిర్ణయంతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు9న ప్రతీ ఏటా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రజల కోసం పోరాటాలు చేసే వాళు చరిత్రలో నిలిచిపోతారు.. ఏకలవ్యుడు, అల్లూరి, వెన్నెలకంటి స్ఫూర్తితో ముందుకెళ్లాలని అన్నారు . ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలకు, నిరాడంబరతకు నిలువుటద్దంగా నిలిచే జీవనశైలి ఆదివాసుల సొంతం అని అన్నారు . కూటమి ప్రభుత్వంలో ఆదివాసీల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం నిత్యం కృషిచేస్తుందని అన్నారు. ఆదివాసీ కళలు, జీవన విధానాన్ని కాపాడుకుంటేనే మన ఉనికిని కాపాడుకున్న వాళ్ళమవుతామన్నారు. ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాలన్న లక్ష్యంతో , ఆదివాసీల అభివృద్ధికికూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు


# జిల్లా కార్యవర్గ సభ్యులను సన్మానించిన కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ



ఆదోని ఆగస్టు 09 (నిజంన్యూస్ ) మున్సిపాలిటీ పరిధిలోని భారతీయ జనతా పార్టీ సౌత్ జోన్ మండలము నుండి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమితులైన భీమలింగప్ప (భీమా ఆర్ట్స్) మరియు పూల రఘు ఇరువురికి అమరావతి నగర్ 35వ వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ సన్మానించారు. ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ సౌత్ జోన్ నుండి భీమన్న కి, రఘు అన్నకి జిల్లా కార్యవర్గములో స్థానం కల్పించిన మా ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి అన్నకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే జిల్లా అధ్యక్షులు రామకృష్ణ పరమహంస కు కూడా ధన్యవాదములు తెలిపారు. నూతనముగా కార్యవర్గములో స్థానము పొందిన మీరు ఇరువురు కూడా భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి నిరంతరం పనిచేసి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. మీతోపాటు నడుస్తూ ఆదోని నియోజకవర్గములో పార్టీ అభివృద్ధికి కష్టపడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయానికిక అందరము కలిసి పనిచేసి ఎమ్మెల్యే పార్థన్నకు కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సౌత్ బిజెపి అధ్యక్షులు మహబూబ్ భాషా, శ్రీనివాసులు, రమేష్, ప్రదీప్, రాజేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ను లిక్కర్ బౌల్‌గా మార్చేస్తున్న చంద్రబాబు

**-జమ్మలమడక నాగమణి.**



కాకినాడ, ఆగస్టు 9 (నిజం ప్రతినిధి)రైస్ బౌల్ ఆఫ్ ఇండియా గా ప్రఖ్యాతి గాంచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చంద్రబాబు ప్రభుత్వం లిక్కర్ బౌల్ ఆఫ్ ఇండియా గా మార్చేసిందని రాష్ట్ర వైసీపీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా మద్యం ఏరులై పారుతుందని అనేక కుటుంబాలు మద్యం వల్ల కూలిపోతున్నాయని మద్యం మత్తులో పడి అనేకమంది తమ ఆత్మీయులను కోల్పోయి కుటుంబాలు రోడ్డున పడిన దుస్థితిలో ఉన్నారని అన్నారు. ఇది కేవలం ప్రభుత్వం విచ్చలవిడిగా మద్యం షాపులకు బెల్టు షాపులకు అనుమతులు ఇవ్వడం ద్వారానే జరుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.స్వర్ణాంధ్ర సారధిగా చెప్పుకుంటున్న చంద్రబాబు రాష్ట్రాన్ని లిక్కర్ ఆంధ్రగా మార్చేసారని ప్రజల ప్రాణాలతో చంద్రబాబు ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలకు అధిక శాతం లో ముడుపులు అందడంతో మద్యం దుకాణాలు లేని చోట కూడా అమ్మకాలు ప్రారంభించడానికి మిత్ర పక్షాల నాయకులు పోటీపడుతున్నారని అన్నారు. మద్యం వ్యాపారంలో వాటాలకు ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారని అంగీకరించని వారికి స్థలాలు దొరక్కుండా ఆటంకాలు సృష్టిస్తున్నారని ఫలితంగా రెగ్యులర్ లైసెన్స్ పొందలేకపోతున్న వ్యాపారులు ఇప్పటికీ ప్రొవిజనల్ లైసెన్స్ పైనే 489 దుకాణాలు నడుపుతున్నారని ఆంధ్రాలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు బార్ అండ్ రెస్టారెంట్లు హైవే దాబాలు పెరిగిపోయాయని అన్నారు. మద్యం అమ్మకాల్లో ఒక్కో బాటిల్ పై 10 నుండి 30 రూపాయలు అధికంగా వసూలు చేస్తున్నారని అర్ధరాత్రి దాటిన అమ్మకాలు కొనసాగుతున్నాయని మద్యం అమ్మకాలపై టార్గెట్లు ఉండడంతో ఎక్సైజ్ శాఖ కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తుందని నియంత్రణ కొరవడిందని పేర్కొన్నారు. ఆర్టిజిఎస్ సర్వేలో ఎమ్మార్పీ ఉల్లంఘనలు ఉన్నాయన్న 87.2 ఒక శాతం మంది అభిప్రాయాలను సాక్షాత్తు ఎల్లో మీడియా గతంలో ప్రచురించిందని ఆమె గుర్తు చేశారు. అధికారం కూటమి నాయకుల చేతిలోనే ఉండడంతో మద్యం ఏరులై పారుతుందని నాయకులు దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే తీరుగా అక్రమ సంపాదన పై పడ్డారని ప్రజల ఆరోగ్యాన్ని సంక్షేమాన్ని విస్మరించి ఆంధ్ర ఆడపడుచుల జీవితాలను మంటగల్పుతున్నారని ఆమె అన్నారు. గత వైసిపి పాలనలో మద్యం వినియోగం తగ్గిందని కేంద్ర ప్రభుత్వ నివేదికలు తెలుపుతున్నాయని మద్యం నాణ్యత విషయంలో కూడా రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ద్వారా మద్యం నమూనాలను హైదరాబాదులోని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ కు చెందిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ ల్యాబ్ లో పరీక్షించింది అని ఆ నమూనాలని నిర్దేశిత ప్రమాణాల ప్రకారమే ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం నివేదిక ఇచ్చిందని ఆమె గుర్తు చేశారు. రాష్ట్రంలో 20 డిస్టిలరీలు ఉన్నాయని వాటిలో 14 డిస్టీలరీలకు బాబు ప్రభుత్వమే గతంలో అనుమతి ఇచ్చిందని మిగిలిన ఆరు డిస్టిలరీలకు అంతకు ముందున్న ప్రభుత్వాలు అనుమతి ఇచ్చాయని డిస్టిలరీలు అన్ని టిడిపి నేతలకు చెందినవే అని అయితే అవినీతికి పాల్పడింది వైసిపి వారు అని అనడం హాస్యాస్పదంగా ఉందని ఆమె అన్నారు. సంపదను సృష్టిస్తానన్న చంద్రబాబు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ మద్యం విక్రయాల ద్వారా అక్రమ మార్గంలో సంపాదించిన తన అనుచరులకు రాష్ట్ర సంపద దోచిపెడుతున్నారని ఆమె అన్నారు. చంద్రబాబు పాలన తీరు చూస్తే ఆంధ్రప్రదేశ్ ను లిక్కర్ బౌల్ ఆఫ్ ఇండియా గా మార్చే విధంగా ఉందని ఆమె వాపోయారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు





మోటకొండూరు: ఆగస్టు 09(నిజం చెపుతాం) మోటకొండూరు మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, ఇన్చార్జ్ ఖలీద్ అహ్మద్ ఆదేశాల మేరకు ఆలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బుగ్గ మహేష్ ఆధ్వర్యంలో భారత్ కి బేటియోంకె భాయ్ - నారి సురక్షకా రక్షక్ - రాహుల్ భయ్య అనే కార్యక్రమం నిర్వహించి స్విట్లు పంపిణీ చేశారు, వారు మాట్లాడుతూ...ముందుగా యువజన కాంగ్రెస్ నాయకులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతు కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను ఎప్పటికప్పుడు నిలదీస్తూ క్రియాశీలకంగా యువజన కాంగ్రెస్ పాత్ర వహిస్తుందని అన్నారు మహిళల చేత రాహుల్ గాంధీకి కృజ్ఞత లేకను లిఖిత పూర్వకంగా వ్రాసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి పథకాలకు కృతజ్ఞత తెలుపుతూ...ఇందులో భాగంగా మహిళలకు ప్రత్యకించి ప్రవేశపెట్టినటు వంటి. పథకాలు ఉచిత బస్సు ప్రయాణం వలన మహిళలు వ్యక్తిగత అవసరాలే కాక ఉద్యోగ, వ్యాపార,తగినటువంటి సదుపాయాలకు ఉపయోగకరమైన చాల అధ్బుత మైన పథకం అని కొనియాడుతూ అదే విధంగా గృహజ్యోతి, వడ్డీలెని రుణాలు, 500రూ సబ్సిడీ గ్యాస్, ఉపాధిహామీ పథకంలో బాగ%శీ%గా సంవత్సరానికి 12000 రూ,లు రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు ఇట్టి పథకాలకు హర్షం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వ%శీ%లో సంతోషంగా ఉన్నామని కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పండురంగయ్య గౌడ్,జిల్లా నాయకులు భూమండ్ల శ్రీనివాస్,మాజీ మండల ఉపాధ్యక్షులు భూమడ్ల అశోక్, మండల మాజీ ప్రధానకార్యదర్శి వంగల మల్లేష్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు ఎండి.లతీఫ్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంఘు శేఖర్ రెడ్డి,జంపాల నాగచందర్,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు,బాల్ద సిద్దులు, వస్పరి శ్రీకాంత్,ఆలేటి ఉమేష్,మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గుండె పోటుతో బైక్ మెకానికి మృతి

కొత్తగూడ మండల రిపోర్టర్ ఆగష్టు 9(నిజం న్యూస్) మండలం రాంపూర్ గ్రామానికి చెందిన ఈక సునీల్ (36) గుండెపోటుతో మృతిచెందాడు. కొత్తగూడ మండల కేంద్రంలో బైక్ మెకానిక్గా కష్టపడి పనిచేస్తూ, రోజువారీ వృత్తితో కుటుంబాన్ని నడిపించేవారు. శుక్రవారం అకస్మాత్తుగా అస్వస్థతకు గురై కుప్పకూలిన సునీల్ను ఆసుపత్రికి తరలించగా, వైద్యులు మరణించినట్లు ధృవీకరించారు. సునీల్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబానికి ఏకైక ఆధారమైన సునీల్ ఆకస్మిక మరణంతో తన కుటుంబాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టేసింది. ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబానికి తక్షణ సాయం అందించాలని గ్రామస్తులు, బంధువులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. తనకు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.



# అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లులు వెంటనే అమలు చేయాలి

**- వడ్డేబోయిన వెంకటేష్ మాజీ సిపిఎం మండల కమిటీ సభ్యులు**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 09(నిజం చెపుతాం)స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నిన్న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం ప్రిన్స్ చౌరస్తాలో ప్రజాస్వామ్యుతంగా నిరసన దీక్ష చేస్తున్న సిపిఎం నాయకులు అరెస్టు చేయడం దీక్షను భగ్నం చేయడం అప్రజాస్వామ్యకమని మాజీ సిపిఎం మండల కమిటీ సభ్యులు వడ్డేబోయినా వెంకటేష్ ఒక ప్రకటనలో ఖండించారు.నూటికి అరవై శాతం మంది ఉన్న బీసీలకు రాజకీయంగా విద్యా ఉద్యోగాల్లో సామాజిక న్యాయం కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిన నలభై రెండు శాతం రిజర్వేషన్ పై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చోద్యం చూస్తూ మతోన్మాద రంగు పులుముతూ నియంతల వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టగా అన్ని రాజకీయ పార్టీలతో పాటు బిజెపి శాసనసభ్యులు కూడా ఆమోదం తెలిపి పార్లమెంటులో మాత్రం బిల్లును అడ్డుకుంటుందని ఈ రకంగా బిజెపి ద్వంద వైఖరి ప్రదర్శిస్తూ పార్లమెంటులో తెలంగాణ ప్రజలను బిజెపి ప్రభుత్వం అవమానపరుస్తుందన్నారు. భువనగిరిలో సీపీఎం నిర్వహించిన బీసీ రిజర్వేషన్ల దీక్షపై పోలీసుల ఓవర్ యాక్షన్ పై స్థానిక ఎమ్మెల్యే,ఎంపీ, కాంగ్రెస్ నాయకులు కూడా స్పందించాలన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా సిపిఎం నాయకులు చేస్తున్న దీక్షను పోలీసులు భగ్నం చేయడాని,నాయకుల అక్రమ అరెస్టులపై పోలీసులు వ్యవహరించిన తీరును జిల్లా వ్యాప్తంగా అభ్యుదయవాదులు ,ప్రజాతంత్రవాదులు అందరు కూడా ఖండించాలని అన్నారు.

# స్వర్ణగిరిశునీ దివ్య విమాన రథోత్సవం...






**- దేవిప్యమానంగా శ్రీవారి నిత్య కళ్యాణ మహొత్సవం.**
**- శోభాయమానంగా శ్రీనివాసుడి తిరి వీధి ఉత్సవ సేవ.**
**- నాయనానందకరంగా శ్రీవారి వసంతోత్సవ సేవ.**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 09(నిజం చెపుతాం)కలియుగ ప్రత్యక్ష దైవమైన తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో నేటి ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు, ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణాచార్యులు తెలిపారు. ఉదయం 7 గంటలకు స్వామివారికి సహస్రనామార్చన సేవ, లోక కళ్యాణం కోసం అష్ట ఐశ్వర్య ప్రాప్తి కోసం మహాలక్ష్మి హోవనం అనంతరం శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతాలు అనగా పసుపు సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను షోబాయిమానంగా నిర్వహించిన అనంతరం మంగళహారతులను సమర్పించారు. స్వామివారికి 10:30లకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహొత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు ఐదు మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది. సాయంత్రం 6 గంటలకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తులు తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 6:30లకు గోదాదేవి పద్మావతి అలివేలు మంగమ్మల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య విమాన రథోత్సవం భక్తుల గోవింద నామాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు శ్రీ స్వామి వారికి కర్పూర మంగళ హారతులను సమర్పించగా శ్రీవారిని భక్తులు నయనానంద కరంగా దర్శించుకున్నారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా స్వర్ణగిరి ఆలయ ప్రాంగణంలో శ్రీ జల నారాయణ స్వామికి ఆలయ అర్చకులు నక్షత్ర హారతిని సమర్పించారు. శనివారం రోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణులు తెలిపారు.

# ప్రభుత్వ కార్యాలయాల పై యుద్ధ ప్రాతిపదికన సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు...





రామగుండం ఆగస్టు 9, (నిజం న్యూస్) డిప్యూటీ సి.ఎం.భట్టి విక్రమార్క మల్లుసోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సిఎం.గ్రీన్ ఎనర్జీ ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వ కార్యాలయాల పై యుద్ధ ప్రాతిపదికన సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని, నిర్ణయించామని డిప్యూటీ సి.ఎం.భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు శనివారం సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా,సమీక్షించారు.ఈ సమావేశానికి జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,సోలార్ విద్యుత్ వినియోగం,ఉత్పత్తి పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర క్యాబినెట్ విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల పై పూర్తి స్థాయిలో సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి రాష్ట్ర సెక్రెటరీ వరకు ప్రతి ప్రభుత్వ కార్యాలయం పై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని,ప్రతి జిల్లా కలెక్టర్ తమ జిల్లా పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల వివరాలు,వాటి పై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలను వారం రోజులలో పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాలలు,విద్యా సంస్థల వివరాలు,అందుబాటులో ఉన్న ఖాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను వారం రోజులలో పంపాలని అన్నారు.ఆర్వోఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం గిరిజనులకు పంపిణీ చేసిన 6 లక్షల 17 వేల ఎకరాల్లో సోలార్ పంప్ సెట్ లో ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్ భూములలో సోలార్ పంపు సెట్ల ఏర్పాటు ప్రక్రియ మూడు సంవత్సరాలలో పూర్తి చేయాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.సోలార్ విద్యుత్ ప్యానల్స్ ఏర్పాటుపై కలెక్టర్లు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ ఈ ఎన్.పి.డి.సి.ఎల్ గంగాధర్,కలెక్టరెట్ ఏఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్లలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం

జడ్చర్ల ఆగస్టు 9 (నిజం చెపుతాం)జవహర్ నవోదయ విద్యాలయం మంజూరుతో జడ్చర్ల నియోజకవర్గం లో విద్యా రంగంలో స్వర్ణయుగం ప్రారంభం రూ.150 కోట్ల ఇంటిగ్రేటెడ్ స్కూల్, ట్రిపుల్ ఐటీతో జడ్చర్లకు విద్యా బలోపేతం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కృషి ఫలిత%శీ% గా ఎడ్యుకేషన్ హబ్ గా మారుతున్న జడ్చర్లఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కి కాంగ్రెస్ నేతల కితాబు జడ్చర్ల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం జరిగింది.బాలానగర్ మండలం పెద్దయిపల్లి సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు చేయించడాన్ని పురస్కరించుకుని జడ్చర్ల మండల, టౌన్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్



కోనేటి పుష్పలత నర్సింహులు కాంగ్రెస్ నాయకులు నిత్యానందం అశోక్ కుమార్ యాదవ్ అడ్వకేట్ మాలిక్ తుంగ రఘు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

# మున్సిపల్ చైర్మన్ మీడియా సమావేశం

జడ్చర్ల ఆగస్ట్9, (నిజం చెపుతాం) మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది.చైర్మన్ మాట్లాడుతూరూ.150 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, మహబూబ్‌నగర్ %-% జడ్చర్ల మధ్య ట్రిపుల్ ఐటీ కళాశాల మంజూరు కావడం విద్యా రంగ అభివృద్ధికి పెద్ద ఉదాహరణ అన్నారు. ఎంపీ డీకే అరుణమ్మ సహకారంతో జవహర్ నవోదయ విద్యాలయం బాలానగర్ మండలం పెద్దయిపల్లి దగ్గర మంజూరు చేయించారు.జడ్చర్ల నియోజకవర్గాన్ని విద్యా ప్రగతిపథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కృషి ప్రశంసనీయం అన్నారు.రాబోయే రోజుల్లో విద్యా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు, గౌస్ రబ్బానీ, బుక్క వెంకటేశం, అశోక్ యాదవ్, నిత్యానందం,కౌన్సిలర్లు రమేష్,



కుమ్మరి రాజు, చౌహాన్, గుండు ఉమాదేవి కాంగ్రెస్ నాయకులు, వంశీకృష్ణ తుంగ రఘు చాగంటి రఘు కాంగ్రెస్ అనుప కృష్ణయ్య ఎర్ర ఆనంద్ మరియు ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డు దరఖాస్తు దారులందరికీ ఉద్యోగాలు ఇవ్వాలి..

రామగుండం ఆగస్టు 9, (నిజం న్యూస్) అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి... ఐ ఎఫ్ టి యు నేత సాధనేనిసింగరేణి సంస్థలో సుదీర్ఘ కాలం ఉద్యోగం చేసి,అనారోగ్యాలకు గురైన వారి పిల్లలకు ఉద్యోగాలు రాసిన ఉందని ఈ విషయంలో..మెడికల్ బోర్డు చేసిన వాళ్ల వారసులకు ఉద్యోగాలు ఇవ్వ కుండా తిరిగి కొందరిని ఉద్యో గాలకు ఫిట్ చేయడం తప్పుడు పద్ధతులకు తోడ్పడుతుందని సింగరేణిలో అనేక రకాలైన రోగాల వల్ల డ్యూటీ చేయలేక ఉద్యోగ విరమణకు దరఖాస్తు చేసిన వారి, వారసులకు కారుణ్య నియామక ఉద్యోగాలు కల్పించా లని గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.బోర్డు ద్వారా అన్ ఫిట్ చేస్తామని పైరవీకారులు కొందరు కార్మికులను మభ్య పెట్టి పెద్ద మొత్తంలోడబ్బులు తీసుకు న్న విషయాలు అనేకం బహిరంగ మైనందున వాటిపై సమగ్రమైన విచారణ జరిపి తగిన చర్యలు తీసుకో వాలని అంతేకానీ విధులు నిర్వహించ లేని రోగాల బారిన పడిన కార్మికులను ఫిట్ చేసి డ్యూటీ చేయాలన టం కార్మిక వ్యతిరేక మైనద ని ఆయన అన్నారు.గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర ఆఫీస్ వైరస్ సమావేశం కార్యనిర్వా హక అధ్యక్షులు ఐ.కృష్ణ అధ్యక్షతన శనివారం కొత్తగూడెం ఐఎఫ్టియు కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో.. సాదినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ...అనేక సంవత్సరాలుగా గుండె జబ్బులు,లివర్, మోకాళ్ళ నొప్పులు,కిడ్నీ, పక్షవాతం తదితర 32 రకాలైన జబ్బులతో విధులు నిర్వహించ లేనిపరిస్థితుల్లోకార్మికులుతమ ఉద్యోగాన్ని వదులుకోవడానికి దరఖాస్తులు చేసుకున్నారని,ఈ విషయంలో బోర్డు సకాలం లో నిర్ణయం తీసుకొనికారుణ్య ఉ ద్యోగాలునియామకంచేయక పోవడం యాజమాన్యం వైఫల్యం అన్నారు.దీనికి కార్మికులను బలి చేయడం సరికాదని ఆయన అన్నారు. బోర్డు ముందు పెండింగ్ లో ఉన్న కార్మికులందరికీ కారుణ్య నియామక ఉద్యోగాలు ఇవ్వా లని ఆయన డిమాండ్ చేశారు.కార్మికులను కుదించాలనే కుట్రతో యాజమాన్యం ముందు గా తీవ్ర అనారోగ్య%శీ% కారణంగా ఉద్యోగం నుండి వైదొలిగిన



కార్మికుల వారసులకు ఉద్యోగా లు ఇవ్వక పోవడం కార్మిక వ్యతిరేకమైనది చట్ట వ్యతిరేక మైనదని ఆయన స్పష్టం చేశారు.ఉ ద్యోగ విరమణకు దరఖాస్తు చేసుకున్న కార్మికుల వారసులకువెంటనేఉద్యోగాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.లేని యెడల సింగరేణి వ్యాప్తంగా కార్మిక సంఘాలను కలుపుకొని ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు.వార్షిక లాభాలు వెంటనే ప్రకటించాలి..2024-25 వార్షిక సంవత్సరం పూర్తయి 5నెలల అవుతున్నా సింగరేణి యాజమాన్యం లాభాలను ప్రకటించకపోవడం అన్యాయమైనదని కంప్యూటర్ యుగంలో సింగరేణి యాజమా న్యం నిర్లక్ష్యం వహించడం సరికాదని, వెంటనే లాభాలు ప్రకటించి దానిపై 40 శాతం బోనసు గని కార్మికులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.లాభాల బోనసులో కాంట్రాక్టు కార్మికులకు 15 శాతం బోనసు చెల్లించాలని, ఆయన డిమాండ్ చేశారు.ఎన్నికల సందర్భంగా.. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు తమ ఎన్నికల ప్రణాళిక ఇచ్చిన హామీలు ముఖ్యంగా సొంత ఇంటి పథకాన్ని,ఆదాయపన్ను రద్దును అమలు చేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.సమావేశంలో.. జి.ఎల్.బి.కె. ఎస్ జనరల్ సెక్రెటరీ జే.సీతా రామయ్య నాయకులు కాపు కృష్ణ ఎం.సిద్దయ్య,తొట్ల రాయమల్లు,బందుఅశోక్,ఏ.వెంకన్న,ఎండి.రాసుద్దీన్,గౌని నాగేశ్వరరావు,కొండపల్లి శ్రీనివాస్,ఎన్.సంజీవ్,ఐ.రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పండుగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ..

తొర్రూరు ఆగస్టు 09(నిజం చెప్పుతాం) హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి . ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రికి తిలకధారణ చేసి, రాఖీ కట్టి, ఆయురారోగ్యాలు, సర్వాంగ సౌఖ్యం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం మిఠాయిలు తినిపించి సోదరభావాన్ని వ్యక్తం చేశారు..ఈ సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆప్యాయంగా "ఝాన్సి అక్క బాగున్నవా? అని అడిగి, రాఖీ పండుగ శుభాకాంక్షలు అందించారు. రాఖీ పండుగ సోదరుడు%-%సోదరి అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని, ఇది పరస్పర ప్రేమ, రక్షణ, విశ్వాసానికి ప్రతీక అని సీఎం తెలిపారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, సౌభ్రాతృత్వంతో జీవించాలని ఆకాంక్షించారు.



# కుంకుమార్చన పూజలో పాల్గొన్న చైర్మన్

జడ్చర్ల ఆగస్టు 9 (నిజం చెపుతాం) శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా సంతోషిమాత టెంపుల్ లో కుంకుమార్చన పూజలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత.ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు జడ్చర్ల ప్రజలందరికీ ఉండాలని రాఖీ పున్నమి రోజు కుంకుమార్చన పూజలో పాల్గొనడానికి ఆహ్వానించినందుకు కాలనీ మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు పాల్గొన్నారు



# అరుణమ్మ కృషివల్లే నవోదయం విద్యాలయం ఏర్పాటు ఎంపి అరుణమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు

**- మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి**



జడ్చర్ల ఆగస్టు9, (నిజం చెపుతాం)పాలమూరు వాసుల దశాబ్దాల కోరిక నెరవేరిందని, మహబూబ్నగర్ ఎంపీడీకే అరుణమ్మ కృషివల్లే సాధ్యమైందని బిజెపి మహిళా మోర్చా మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మహబూబ్నగర్ జిల్లాకు నవోదయ విద్యాలయం మంజూరు కావడమే కాకుండా బాలానగర్ మండల లోని పెద్దయిపల్లి వద్ద 20 ఎకరాల సువిశాల స్థలంలో నూతన భవనం ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సంతోషకరమైన విషయం అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు సంబంధించి వట్టెంలో 1994లో నవోదయ విద్యాలయం ఏర్పాటు అయిందని జిల్లాకు ఒకే విద్యాలయం ఉ ందని ఇప్పుడు మహబూబ్నగర్లో కూడా విద్యాలయం ఏర్పాటు కావడం జిల్లా విద్యార్థులకు ఎంతో మేలు చేకూరాలని ఉంది అన్నారు. ఈ ఏడాది నుంచే పాలమూరులో తరగతులు ప్రారంభించడం శుభ పరిణామం అని పాలమూరు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎంపీ అరుణమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కుల మతాలకు అతీతంగా రాఖీ పండుగ జరుపుకున్న చైర్మన్

జడ్చర్ల ఆగస్టు 9 (నిజం చెపుతాం )రాఖీ పౌర్ణమి సందర్భంగా ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుష్పలత నర్సింలు హిందూ ముస్లిం క్రైస్తవ సోదరులందరికీ రాఖి కట్టి మాత సామరస్యానికి ప్రతి కగా నిలిచారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిత్యానందం మాలిక్ ఎండి రబ్బాని నిజం చెపుతాం పత్రికా ప్రతినిధి వినయ్ కుమార్ లకు రాఖీ కట్టి చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు



# బస్సులోనే తమ్ముడికి రాఖీ కట్టిన కండక్టర్ అక్కా

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 09 నిజం న్యూస్ ఓ వైపు కండక్టర్ డ్యూటీ మరో వైపు అన్న తమ్ముళ్ల అక్కా చెల్లెలు అనుబంధం గుర్తొచ్చి తన సోదరుడిని నెలికుర్తి స్టేజి దగ్గరికి పిలిపించుకొని రాఖీ కట్టింది. ఈ సంఘట శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లో చోటుచేసుకున్నది. బస్సులోని ప్రయాణికులు బంధాలు, బాంధవ్యాలకు ఏవీ అడ్డం కావని ఖమ్మం డిపోలో పనిచేస్తున కండక్టర్ శైలజను ఆమె సోదరుడిని రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.



# నర్సంపేటలో ఘనంగా జంధ్యాల పౌర్ణమి వేడుకలు

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 9(నిజం న్యూస్) అఖిల భారత పద్మశాలి సంఘం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జంధ్యాల పౌర్ణమి పండుగను ఘనంగా నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు గాజుల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి బాల్నే జగన్ నాయకత్వంలో పద్మశాలి గార్డెన్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి కులదైవం భక్త మార్కండేయుని ఆరాధించారు. పురోహితులు ప్రదీప్ గారి చేత కుల బాంధవులకు కొత్త జంధ్యాలను ధారణ చేయించారు.ఈ సందర్భంగా నేతలు జంధ్యాల పౌర్ణమి ప్రాముఖ్యతను వివరిస్తూ, శ్రావణ మాస పౌర్ణమి హిందూ సంప్రదాయంలో విశిష్ట స్థానం కలిగినదని, తెలుగులో జంధ్యాల పౌర్ణమి, కన్నడలో ఉపాకర్మ, తమిళంలో ఆవని అవిట్టం పేర్లతో పిలుస్తారని తెలిపారు. పద్మశాలిల ఐక్యతకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు



పెండెం రామానంద్, రాంపెల్లి లింగమూర్తి, పెండెం భాస్కర్, బంక పరమేష్, కూచన రవీందర్, కందగట్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు

**- నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 9(నిజం న్యూస్)నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ ఎలెక్ట్ 303 డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మినీ స్టేడియంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళా వాకర్స్, అసోసియేషన్ సభ్యులకు రాఖీలు కట్టి సోదర సోదరీమణులుగా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆడెపు సదానందం, కోశాధికారి సంకినేని కృష్ణ, సభ్యులు చంద్రమౌళి, గండు రవీందర్ గౌడ్, అశోక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ యూత్ ఫౌండేషన్ డే కార్యక్రమం

కొత్తగూడ మండల రిపోర్టర్ ఆగష్టు 9(నిజం న్యూస్)కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ఫౌండేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు,,కేక్ కట్ చేసి ప్రజలకు పంచి పెట్టారు..ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బుర్కా నరేందర్,యూత్ ఉపాధ్యక్షులు చొప్పరి కుమార్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్, యాదగిరి కిరణ్, గ్రామ కమిటీ అధ్యక్షులు పెద్దకాసు మల్లేష్,,తదితరులు పాల్గొన్నారు,,



# యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

రామగుండం ఆగస్టు 9, (నిజం న్యూస్) కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం యువజన కాంగ్రెస్ 65వ వార్షికోత్సవం సందర్భంగా..రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు, రామగుండం కార్పొరేషన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కౌటం సతీష్ ఆధ్వర్యంలో..ఖని రీగల్ షుమార్ట్ సెంటర్ వద్ద కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా..సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి పాల్గొని,జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం యువజన కాంగ్రెస్ నాయకులు కలిసి కేక్ కట్ చేసి,పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా.. సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి తో పాటు,మాజీ కార్పొరేటర్ ముస్తఫా మాట్లాడుతూ... రాజకీయాల్లో సమాజంలో మార్పు రావాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని అన్నారు. సమాజం పట్ల బాధ్యతతో ప్రతి ఒక యువత దేశ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.ఇప్పుడు ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ ఉన్నత స్థానం పదవుల్లో ఉన్న వాళ్ళంతా కూడా యువజన కాంగ్రెస్ లో చురుకుగా పనిచేసి,ఆ స్థాయికి ఎదిగారని,దేశ భద్రత యువత పైన ఉన్నది.కాబట్టే కాంగ్రెస్ పార్టీ యువతకి ప్రాముఖ్యత ఇస్తుందని అన్నారు.రానున్న రోజుల్లో స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘం నాయకులు,పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ



నాయకులు తిప్పారపు శ్రీనివాస్,గట్ల రమేష్,పెద్దెల్లి ప్రకాష్,బొమ్మక రాజేష్,చుక్కల శ్రీనివాస్,బెంద్రం రాజిరెడ్డి దూళికట్ట సతీష్,కుడిదుల శివ బాబుమియా,కళ్యాణి సింహాచలం,దాసరి విజయ్,నజీముద్దీన్,బూర్ల శ్రీనివాస్,పంజా శ్రీనివాస్,ఆడేపు దశరథం,కుంట సది, భాస్కర్,అల్లి శంకర్,తౌటంశాంత,దొంతుల కిరణ్,చొప్పరి శ్రీనివాస్,గంగ మల్లేష్, కన్నాల హరీష్,శివాజీ, రోహిత్ లతో పాటు, తదితర కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గార్లలో ఘనంగా ఆదివాసి దినోత్సవం



గార్ల, ఆగస్టు 9, నిజం న్యూస్: - గార్ల మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.అమరవీరుల స్థూపం నుండి ఆదివాసి గార్ల మండల జేఏసీ చైర్మన్ ఎట్టి రాము దొర ప్రారంభించి తహసిల్దార్ కార్యాలయం దగ్గర గల కొమరం భీం విగ్రహం వరకు ప్రదర్శనగా వెళ్లి, సీనియర్ ఆదివాసి నాయకులు మంకిడి బుచ్చి రాములు, దబ్బ రాములు, మరియు జిగట వెంకన్న గార్లచే ఆదివాసీ జెండా పతాకావిష్కరణ గావించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఏవిఎస్పీ నాయకులు మంకిడి సురేష్, తుడుందెబ్బ నాయకులు పెండకట్ల సీతారాములు, నాయపోడు నాయకులు కిన్నెర శ్రీనివాస్ ప్రసంగించారు. మరియు తెలంగాణ ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర బాధ్యులు మోకాళ్ళ రామచంద్రు మాట్లాడుతూ ఆదివాసి యువత విద్యా, వైద్యం, ఉద్యోగ, ఉపాధి, సాంకేతిక రంగాలలో రాణించాలని, ఆధునిక పోటీ ప్రపంచంతో పోటీ పడాలంటే రాజ్యాంగం మనకు కల్పించిన అనేక హక్కులను బాధ్యతతో తెలుసుకొని అభివృద్ధి పథంలో పయనించాలని తెలిపారు. అదేవిధంగా ఐదవ షెడ్యూల్ ఏరియాలో మనకు కల్పించిన రాజ్యాంగ హక్కులను ప్రభుత్వాలు కాలరాయడం సరైనది కాదని, ఏజెన్సీ ప్రాంతంలో గల చట్టాలను కచ్చితంగా అమలుపరిచి ఆదివాసి నిరుద్యోగ యువత దుర్వ్యసనాలకు పాల్పడకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని తెలుపుతూ రద్దయిన జీవో నెం: 3 ని పునరుద్ధరించి, ఉపాధి సౌకర్యాలు కల్పించాలని, సంయుక్తంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వట్టం లింగరాజు జబ్బా వీరస్వామి, కబ్బాకుల వెంకన్న, చింత నాగరాజు, జిగట వెంకన్న, దబ్బ వెంకన్న, రామకృష్ణ, పూనెం రమణ, చీమల పూర్ణయ్య, తాటి రవి, పూనెం వెంకన్న, తాటి సూర్యం, మోకాళ్ళ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ లో మూడు రోజులు జరిగే సిపిఐ తెలంగాణ మహాసభలను జయప్రదం చేయండి

**- పోస్టర్లు ఆవిష్కరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి**



మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్, ఆగస్టు, 09( నిజం చెప్తా%శీ% న్యూస్)ఆగస్టు 20 21 22న మేడ్చల్ లో జరగనున్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభల పోస్టర్లను నేడు సిపిఐ జిల్లా కార్యాలయం వీరభవన్ లో ఆవిష్కరించారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ రాష్ట్ర మహాసభలలో తెలంగాణలో జాతీయ రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చిస్తారన్నారు రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి రానివ్వకుండా పోరాడాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారన్నారు తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో ఎక్కువ ఎమ్మెల్యే సీట్లలో పోటీ చేయడానికి ఇప్పటినుండే కార్యకర్తలను సన్నద్ధం చేస్తారన్నారు రాష్ట్రంలో రానున్న మున్సిపాలిటీ జెడ్పిటిసి గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలవడానికి కార్యకర్తలని సన్నద్ధం చేస్తారన్నారు రాష్ట్ర మహాసభల్లో దేశంలో బిజెపి మోడీ అరాచకాలను ఎలా తిప్పి కట్టాలో కార్యకర్తల్ని సన్నద్ధం చేస్తారన్నారు, తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారన్నారు ఈ మహాసభలలో జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా గారు ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు అన్నారు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్య దర్శులు బి అజయ్ సారధి రెడ్డి నల్లు సుధాకర్ రెడ్డి కార్యవర్గ సభ్యులు పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి కట్లోజు పాండురంగ చారి వరిపల్లి వెంకన్న నెల్లూరు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టు ఐక్యవేదిక జిల్లా నూతన కమిటీ ఎన్నిక



తొర్రూరు ఆగస్టు 09(నిజం చెప్పుతాం) మహబూబాబాద్ :మానుకోట జిల్లా కేంద్రంలోని గంగపుత్ర భవనంలో దళిత జర్నలిస్టు ఐక్యవేదిక జిల్లా నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం గౌరవ ప్రధాన, ముఖ్య సలహాదారులు మైదం శ్రీనివాస్, ధర్మరపు శీను శుక్రవారం తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా కట్కూరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా వెల్తూరి పూర్ణచందర్, ఉపాధ్యక్షులుగా చింతకుంట్ల యాకాంబరం, జిన్నా లచ్చయ్య, తీగల ప్రేమ్ సాగర్, మిట్ట కడుపులో మహేందర్, సహాయ కార్యదర్శులు వల్లందాసు సుధీర్ కుమార్, అంబాల కుమార్, కోశాధికారిగా ఇరుకుల్ల కిరణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్లు లేతకుల గోపి , ఈసంపల్లి సాయికుమార్, మందవిక్రమ్, ఫ్రిడ్జ్, కార్యవర్గ సభ్యులుగా మాదాసు మహేష్, జల్లి శ్రావణ్ కుమార్ , మిడతపల్లి సురేందర్, పిడమర్తి ఉపేందర్, చింత వెంకన్న, మీడియా ఇన్చార్జి తక్కేలపల్లి శ్రీనివాస్లను నియమించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కట్కూరి ప్రసాద్ మాట్లాడుతూ. సంఘం అభివృద్ధికి, దళిత జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా.. గోదావరిఖనిలో రాఖి పండుగ వేడుకలు

రామగుండం ఆగస్టు 9, (నిజం న్యూస్) రామగుండం నియోజకవర్గ%శీ% గోదావరిఖనిలో..రాఖి పండుగను భక్తి, ఆనందాల నడుమ ఘనంగా.. జరుపుకున్నారు.సోదర సోదరీమణుల మధ్య అనుబంధాన్ని, స్నేహాన్ని,ప్రేమను ప్రతిబింబించే..ఈ పండుగ సందర్భంగా,అక్క చెల్లెలు.. అన్నదమ్ములకు,రాఖీలు కట్టి తమ ప్రేమను, అనుబంధాన్ని చాటారు.రాఖీ కట్టిన అనంతరం,సోదరుడి శ్రేయస్సు,ఆయురారోగ్యాల కోసం ప్రార్థించగా,సోదరుడు కూడా..వారికి కానుకలు అందించి,జీవితాంతం రక్షణగా ఉంటానని వాగ్దానం ేశారు.స్థానికులు,బంధుమిత్రులు ఈ వేడుకకు హాజరై పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు,పెద్దలు అందరూ..పండుగ వాతావరణంలో.. పాల్గొని,సాంప్రదాయ బంధాన్ని మరింత బలపరిచారు.రాఖి పండుగ భారతీయ సంస్కృతిలో..సోదర సోదరీమణుల అనుబంధానికి,ప్రతీకగా నిలుస్తుందని,పెద్దలు ఈ సందర్భంగా గుర్తుచేశారు.



# ఘనంగా నర్సంపేటలో రాఖి పండుగ వేడుకలు

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 9(నిజం న్యూస్) నర్సంపేటలో రాఖి పండుగను భక్తి, ఆనందాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. సోదర సోదరీమణుల మధ్య అనుబంధాన్ని, స్నేహాన్ని, ప్రేమను ప్రతిబింబించే ఈ పండుగ సందర్భంగా అక్క చెల్లెలు కందికొండ సమ్మయ్యకు రాఖీలు కట్టి తమ ప్రేమను, బంధాన్ని చాటారు. రాఖీ కట్టిన అనంతరం సోదరుడి శ్రేయస్సు, ఆయురారోగ్యాల కోసం ప్రార్థించగా, సోదరుడు కూడా వారికి కానుకలు అందించి, జీవితాంతం రక్షణ వాగ్దానం చేశాడు.స్థానికులు, బంధుమిత్రులు ఈ వేడుకకు హాజరై పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు, పెద్దలు అందరూ పండుగ వాతావరణంలో పాల్గొని సాంప్రదాయ బంధాన్ని మరింత బలపరిచారు. రాఖి పండుగ భారతీయ సంస్కృతిలో సోదర సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని పెద్దలు ఈ సందర్భంగా గుర్తుచేశారు.



# నిరుత్సాహ పరిచిన ఆదివాసి దినోత్సవంవేడుక

గోవిందరావుపేటప్రతినిధి జులై9(నిజంచెపుతాం) . ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని నిరుత్సాహంగా జరిపిన ప్రభుత్వ యంత్రాంగంపై చర్యలు తీసుకోండి.నాయక పోడ్ దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షులు దబ్బా సుధాకర్ నాయక పోడ్.గోవిందరావుపేట మండలం పసర చౌరస్తాలో కుమ్రం భీం విగ్రహానికి తుడుం దెబ్బ మండల అధ్యక్షులు గొంది కిరణ్ ఆదివాసి జెండా ఆవిష్కరణ చేసినారు.సభ కార్యక్రమంలో సభాధ్యక్షులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ములుగు జిల్లా కమిటీ సభ్యులు చింత కృష్ణ ఆదివాసి సభాధ్యక్షత వహించగా అతిదులు పస్రా సబ్ ఇన్స్పెక్టర్ ఏ.కమలాకర్ పూలమాలవేసి నివాళులు అర్పించినారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆదివాసీ నాయకపోడ్ దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షులు దబ్బా సుధాకర్ నాయకపోడ్ మాట్లాడుతూ ప్రపంచమే ఆదివాసి అస్తిత్వం వైపు ఆలోచిస్తున్న నేటి రోజుల్లో ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసి దినోత్సవం గా నేటి దినమును గుర్తించిన సందర్భంలో కూడా షెడ్యూలు ఐదవ భూభాగంలో మరియు ఫేసా విస్తరణ పరిధిలో కూడా ప్రభుత్వ అధికారులు ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరిపే విధానంలో తూతూ మంత్రంగా జరపడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజాస్వామ్యవాదులు, పరంపరగత జాతుల ప్రజా ఉద్యమకారులతో కార్యక్రమానికి ముందుగానే ప్రభుత్వ ఆమోదిత కమిటీలను నిర్మాణం చేసి వారి నేతృత్వంలో ప్రతి గ్రామపంచాయతీలో భారత రాజ్యంగ నిర్మాత అంబేద్కర్, కొమురం భీం, చిత్రపటాలతో విగ్రహాల దగ్గర ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో ఆధితులు మాదిగ దండోరా జాతీయ నేత, దళిత రత్న నెమలి నర్సయ్యమాదిగ, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణ ఆదివాసి. పసర మాజీ సర్పంచులు ముద్దబోయిన రాము పాయం



నారాయణ గొంది రామచందర్ ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు అన్యబోయిన కేశవరావు, ఎరుకల హక్కుల పోరాట సమితి ములుగు డివిజన్ నాయకులు కూరాకులసమ్మయ్య,జగన్నాథంఎరుకుల సాంబయ్య ఆదివాసి ఉ ద్యోగుల సంఘం ఫారెస్ట్ విభాగం నాయకులు ఎట్టి ఎల్లయ్య ఆదివాసి సేన రాష్ట్ర అధ్యక్షులు మడే సాయిబాబు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రమేష్ మాదిగ తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి, ఇక జగ్గారావు, జిల్లా ఉపాధ్యక్షులు వట్టం సురేష్, చింత వెంకన్న ఆదివాసి మహిళా సంఘం జిల్లా నాయకురాలు తాటి ఝాన్సీ వికలాంగుల హక్కుల పోరాట సమితి గోవిందరావుపేట మండల నాయకులు కొండి రమేష్ మహాజన్ సామా వెంకటరెడ్డి, ఎమ్మార్పీఎస్ గోవిందరావుపేట మండల అధ్యక్షులు ఎనగందుల మొగిలి మాదిగ, పోలేం కృష్ణ ఆదివాసి నాయక పోడుదెబ్బ నాయకులు ఏరిన ధనుంజయ్, సుతారి పాపారావు, నూతన భవనాల నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా నాయకులు పూనే శ్రీనివాస్, ప్రజలు పాల్గొన్నారు

# కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం బీసీ వ్యతిరేక విధానాలు విడనాడాలి




**- సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండు**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్ ఆగస్టు,09 (నిజం చెప్తా%శీ% న్యూస్)ఈరోజు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం బిసి వ్యతిరేక విధానాలకు నిరసనగా మహబూబాబాద్ పట్టణం ఎమ్మార్వో ఆఫీస్ సెంటర్లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి. అధ్యక్షతన నిరసన దీక్ష జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్. పాల్గొని మాట్లాడుతూ విద్య ఉద్యోగాలలో చట్టసభలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు సిపిఎం పార్టీ బీసీల అందరిని ఏకం చేసి బలమైన ఉద్యమాన్ని నిర్మించి పోరాడుతామని అన్నారు. దేశంలో సకల రంగాలలో పనిచేస్తూ సంపద సృష్టిస్తున్నది బహుజనులేనన్నారు. 1992 వరకు బీసీలకు రిజర్వేషన్ల కోటలేదని ఎస్సీ ఎస్టీలకు ఉన్న రిజర్వేషన్లు ఫోను అగ్రవర్ణాలే అధిక సంఖ్యలో ఉద్యోగాలలో చట్టసభలలో లబ్ధి పొందుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 56% ఉన్న బీసీలు 42 శాతం రిజర్వేషన్లు అడగడంలో తప్పేమిటి అని ప్రశ్నించారు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక న్యాయం తెలంగాణకు ఒక న్యాయమా అని దుయ్యబట్టారు. వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు బిజెపి కేంద్ర మంత్రులు ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంటులో చట్టం చేయాలి. లేనివెడల తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి పతనం తప్పదని హెచ్చరించారు అదేవిధంగా బీసీల రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చాలి. బీసీల రిజర్వేషన్ల పట్ల బీజేపీ ఆడుతున్న నాటకాన్ని ఎండగట్టాలి అని పిలుపునిచ్చారు అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బిసి రిజర్వేషన్ల పై కేంద్ర ప్రభుత్వంతో రాజీ పడకుండా యుద్ధం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య గునిగంటి రాజన్న ఆకుల రాజు అల్వాల వీరయ్య కందునూరి శ్రీనివాస్ కుంట ఉపేందర్ సిపిఎం పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్ వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు పట్టణ కమిటీ సభ్యులు హేమా నాయక్ కుమ్మరి కుంట్ల నాగన్న జిల్లా కమిటీ సభ్యులు బొమ్మన అశోక్. గొర్రెల మేకల పంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లమ్ అశోక్ కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు కార్యదర్శి గౌని వెంకన్న యమగాని వెంకన్న గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అధ్యక్షులుహరి నాయక్ బానోతూవెంకన్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి డోర్నకల్ మండలకార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాస్ తొర్రూరుకార్యదర్శి యాకూబ్ కొరివి కార్యదర్శి మనోహర్ కేసంద్రం కార్యదర్శి వెంకన్న నెల్లికుదురు కార్యదర్శి సైదులు పట్టణ ఏరియాకమిటీ సభ్యులు తోట శ్రీనివాస్ తజ్జు లాలయ్య పులుగుజు వెంకన్న మందుల మహేందర్ ఎండి రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏటూరు నాగారం లో రాఖి పండుగ వేడుకలు

ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 9(నిజం చెపుతాం) ఏటూరు నాగారం రాఖి పండుగను భక్తి, ఆనందాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. సోదర సోదరీమణుల మధ్య అనుబంధాన్ని, స్నేహాన్ని, ప్రేమను ప్రతిబింబించే ఈ పండుగ సందర్భంగా అక్క చెల్లెలు రాఖీలు కట్టి తమ ప్రేమను, బంధాన్ని చాటారు. రాఖీ కట్టిన అనంతరం సోదరుడి శ్రేయస్సు, ఆయురారోగ్యాల కోసం ప్రార్థించగా, సోదరుడు కూడా వారికి కానుకలు అందించి, జీవితాంతం రక్షణ వాగ్దానం చేశాడు.స్థానికులు, బంధుమిత్రులు ఈ వేడుకకు హాజరై పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు, పెద్దలు అందరూ పండుగ వాతావరణంలో పాల్గొని సాంప్రదాయ బంధాన్ని మరింత బలపరిచారు. రాఖి పండుగ భారతీయ సంస్కృతిలో సోదర సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని పెద్దలు ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఐదుగురు అక్కా చెల్లెళ్లకు ఒక్కడే తమ్ముడురాఖీ పండుగ అంటేనే అన్నా చెల్లెళ్ల ఆప్యాయత,



ప్రేమానురాగాలకు ప్రతిరూపం. ఎక్కడ ఉన్నా తన తమ్ముడి కోసం అక్కాచెల్లెళ్లు రాఖీ కట్టేందుకు పుట్టింటికి వెళ్తుంటారు. ములుగు జిల్లా ఏటూరునాగారానికి చెందిన ఆర్టీసీ కంట్రోలర్ శ్రీనివాసు ఐదుగురు అక్కాచెల్లెళ్లు. ప్రతియేటా రాఖీ పండుగరోజు క్రమం తప్పకుండా రాఖీ కట్టి తమ్ముడిని ఆశీర్వదిస్తారు. ఇప్పటికి 45 ఏళ్లుగా తమ్ముడికి రాఖీ కడుతున్నారు అని చెప్పారు.

# రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన మాలోత్ సంతోష్ నాయక్

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నిజం న్యూస్ ఆగష్టు 9 నర్సంపేట: “మీరు నాకు రక్ష, నేను మీకు రక్ష, మనమంతా ఈ దేశానికి, ధర్మానికి రక్ష” అంటూ రక్షాబంధన్ పండుగ సందర్భంగా సేవాలాల్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు మాలోత్ సంతోష్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు.దేశం, ధర్మం కోసం పనిచేయాలనే దీక్షా వ్రతమే ఈ రక్షాబంధన్ అని, ఈ పవిత్ర సందర్భంలో దేశ%-%ధర్మ రక్షణా దీక్షను ప్రతి ఒక్కరూ స్వీకరించాలని పిలుపునిచ్చారు.



# ఇంజ నరేష్‌కు రాఖీ కట్టిన మంత్రి సీతక్క



రాజపేట,ఆగష్టు 9(నిజంచెపుతాం) రక్షాబంధన్ సందర్భంగా పంచాయతీరాజ్, శ్రీ సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ను ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంజ నరేష్ ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సీతక్క రాఖీ కట్టి, మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నరేష్ చేనేతమగ్గం పై తయారుచేసిన చీరలను మంత్రికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంజ కరుణాకర్,చింటూ తదితరులు పాల్గొన్నారు

# రాఖీ పండుగలో సోదరభావానికి ప్రతీక





### - ముఖ్య నేతలతో రాఖీ వేడుకల్లో యాదాద్రి జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ

ఆలేరు ఆగస్టు 9 (నిజం చెపుతాం)సాంప్రదాయ విలువలకు ప్రతీకగా,సోదర సోదరీమణుల అనుబంధాన్ని బలపరిచే రాఖీ పండుగను యాదాద్రి జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి,రవాణా మరియు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలకు రాఖీలు కట్టి సాంప్రదాయ పద్ధతిలో పండుగను జరుపుకున్నారు.రాఖీ కట్టే ముందు సాంప్రదాయంగా తిలకం,హారతి కార్యక్రమాలు నిర్వహించి,నేతలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంలో నీలం పద్మ మాట్లాడుతూ రాఖీ కేవలం ఒక పండుగ మాత్రమే కాదు.ఇది మన సంస్కృతిలో సోదరుడు సోదరిని రక్షించేందుకు ఇచ్చే హామీకి ప్రతీక.ఈ బంధం శతాబ్దాలుగా కొనసాగుతున్న పవిత్రసంప్రదాయం.అన్నదమ్ములు ఎల్లప్పుడూ సోదరీమణుల గౌరవం,భద్రత కోసం నిలబడాలి.మహిళల హక్కులు,సంక్షేమం కోసం సమాజం మొత్తం కృషి చేయాలని అన్నారు.రాఖీ కట్టించుకున్న ముఖ్య నేతలు కూడా ఈ పవిత్ర బంధాన్ని గౌరవిస్తూ,మహిళల రక్షణ,అభివృద్ధి కోసం కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు.రాఖీ పండుగ సందర్భంలో ప్రేమ,విశ్వాసం,రక్షణ అనే మూడు విలువలు ప్రతి కుటుంబంలో నిలవాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళా నాయకులు,స్థానిక మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొని పండుగ ఉత్సాహాన్ని మరింతగా పెంచారు.రాఖీ పండుగ వాతావరణంలో సోదర సోదరీమణుల ఆనందం,హాస్యాలు,శుభాకాంక్షలు ప్రతి ఒక్కరినీ అలరించాయి

# మీడియా జిల్లా కార్యవర్గంలో చందుర్తి జర్నలిస్టులు..



చందుర్తి ఆగస్టు 9(నిజం న్యూస్): తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యవర్గ సభ్యులుగా యాకుబ్ ఐ ఎన్ డి చానల్ రిపోర్టర్, రాజురి విష్ణు దిశ రిపోర్టర్ ను నియమించినట్లు యూనియన్ బాధ్యులు జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు.. నూతనంగా నియామకం అయినా యాకుబ్, విష్ణు లను పలువురు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# రోడ్డు బాగుకోసం వల్లంపట్ల గ్రామ ప్రజలు



ఇల్లంతకుంట ఆగస్టు 9(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామానికి సరైన బస్ సౌకర్యం లేక గత కొన్ని రోజులుగా ప్రజలు, ప్రయాణీకులు తీవ్రఇబ్బందులు పడ్డారు. వర్షందాటికీ రోడ్డుమొత్తం కుంగడంతో బస్సులు నడవలేనిస్థితి, దీంతో తిరిగి బస్సులను రప్పించాలనే సంకల్పంతో, గుంతలతో నిండిన రహదారిని బాగుచేయడానికి మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అనసూయ వెంకటనర్సింహా రెడ్డి నేతృత్వంలో ఆధ్వర్యంలో , గ్రామస్థులు నడుంబిగించారు. రజేసిబీ తో , ట్రాక్టర్ల సహాయంతో రహదారిపై మట్టి వేసి గుంతలను పూడ్చి,ప్రయాణించేల చేశారు.ఈ కార్యక్రమంలో జేసిబీ,కుర్ర రమేష్ ,బ్లేడ్ ట్రాక్టర్ పండుగ భాస్కర్ ,కడుదుల రాజయ్య భాషా,గుర్రం భూమిరెడ్డి ,ట్రాక్టర్,ఒగ్గు రామకృష్ణ,కట్ట శ్రీకాంత్ రెడ్డి,కర్ల వేణు,కుర్ర రఘు,ముద్దాల అభిషేక్, నాయిని,మారుపాక వంశీ,లకపాక నర్సయ్య,గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ఉన్నాయి.ఈ సమస్యను ప్రజల దృష్టికి తీసుకవెళ్లిన గ్రామానికి చెందినమొగ్గం ప్రమోద్.అనే యువకుడిని అభినందిస్తున్నారు. సోమవారం నుండి యధావిధిగా బస్సులను పునరుద్ధరిస్తామని డిపో మేనేజర్ తెలినట్లు ప్రమోద్ తెలిపారు.

# సంవత్సరానికి ఒకసారి పార్టీ మారే వ్యక్తి జీకే నాయుడు.... టిడిపి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కొండలు



బాపట్ల ( నిజం చెపుతాం )స్థిరత్వం లేని ఒక వ్యక్తి,ఏ క్షణం ఏ పార్టీలో ఉంటారు కూడా తెలియని వ్యక్తి జీకే నాయుడు, అలాంటి వ్యక్తి ఎమ్మెల్యే గారిపై మాట్లాడే స్థాయి కాదు అని, ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో ఎవరికి తెలియదని గత కొన్ని సంవత్సరాల్లో ఎన్ని పార్టీలు మారారో బాపట్ల ప్రజానీకానికి తెలుసని, ఏ సందర్భంలో ఏ విషయం పైన అయిన గ్రామ సమస్యల పైన గాని,ఏనాడైనా ఈ సంవత్సర కాలంలో పార్టీ వాళ్లతో కానీ ప్రజలతో కానీ కలిసి వచ్చారా, ప్రజా సమస్యలపై ఏ టైం లో ఫోన్ చేసినా మాకు ఆన్సర్ చేసే వ్యక్తి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అని,బాపట్ల నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కొనసాగుతున్న మంచి మనిషి, సేవా తత్పరుడు నరేంద్ర వర్మ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఆ మంచి మనిషి ఊరుకుంటాడేమో కానీ మేము మాత్రం ఊరుకోమని,ఇలాంటి అసత్య ఆరోపణలను ఖండిస్తామని, మీ సొంత అజెండాతో పార్టీ మారాలనుకుంటే మారవచ్చు కానీ, అసత్య ఆరోపణలు చేయడం మాత్రం సరైన పద్ధతి కాదు అని, వెళ్లిన వైసీపీ పార్టీలో ఎంతకాలం ఉంటారని గ్రామ ప్రజలే నవ్వుకుంటున్నారని, గతంలోని అదే వైసీపీ పార్టీని మాజీ ఎమ్మెల్యే రఘుపతిని

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సంబరాలు



ఇచ్చోడ ఆగస్టు 09,(నిజం చెపుతాం న్యూస్ టుడే) ఇచ్చోడ మండల కేంద్రంలోని కొమురం భీం చౌరస్తాలో కొమరం భీం గారికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. శనివారం ఆదివాసి సంఘం నాయకుడు తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడప నగేష్ మాట్లాడుతూ ఇచ్చోడ మండల కేంద్రంలో ని అన్ని గ్రామాల నుండి వచ్చి మా ఆదివాసి ఆరాధ్య దైవమైన కొమురం భీం ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేసుకోవడం జరిగింది. అలాగే బైక్ ర్యాలీతోపాటు,ఈ ర్యాలీలో అన్ని కుల సంఘాలు కూడా వచ్చి విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ డివిజన్ ప్రెసిడెంట్ ఆత్రం మహేందర్, సిడం మురళీకృష్ణ, మదవి భీమ్రావు, మోసం దేవరావు, రఘు గూడ పటేల్, మోసం శంభు, ఆదివాసీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలపాలి

### -బీసీవై నేత, శ్రీకృష్ణ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ యాదవ్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... ఆగష్టు 9..నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో కాకినాడ జిల్లాలో కలపాలని భారతీయ చైతన్య యువజన పార్టీ (బీసీవై )రామచంద్రపురం ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ శ్రీకృష్ణ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..... గత ప్రభుత్వం రామచంద్రపురం నియోజకవర్గం పరిధిలో కాజులూరు మండలాన్ని మాత్రమే కాకినాడ జిల్లాలో కలిపి మిగతా రామచంద్రపురం, కె.గంగవరం మండలాలను అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భాగంగా చేసిందన్నారు. ఈ కారణం చేత రెండు మండలాల ప్రజలు జిల్లా కేంద్రం అమలాపురం చేరాలంటే గోదావరి నదిని దాటి వెళ్ళవలసి వస్తుంది అన్నారు. పంటి మీద ప్రయాణం అన్ని కాలాల్లో అనువుగా ఉండటం లేదన్నారు. లేనిపక్షంలో యానాం మీదుగా వెళితే అధిక సమయంతో పాటు వ్యయభారం పెరిగిపోతుందన్నారు. కావున ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కొత్తగా ఏర్పాటు చేసిన మంత్రివర్గ కమిటీ తమ ప్రతిపాదనను పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో అన్ని రాజకీయ పార్టీలు తమ వైఖరిని వెల్లడించాలని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకుంటే ప్రజల పక్షాన ఉద్యమం చేపట్టడానికి కార్యాచరణ రూపొందిస్తామని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు.

# ఉప్పల్ మిని శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ ఆగస్టు 10 (నిజం చెబుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో రాఖి పౌర్ణిమ సందర్బంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం జ్యోతిర్మయి తెలంగాణ నాట్యమేళం కళాకారులూ చక్కని ప్రదర్శన ఇచ్చి సందర్శకులను మెప్పించారు. విగ్నేశ్వర వందనం, వందనం వందనం భారతావని, హర హర శంకర, స్వర నర్తనం, గురుబ్రహ్మ, కృష్ణయ్య గోపాల బాల, రామయ్య రామభద్రాయ. పుష్పాంజలి, అదిగో అల్లదిగో, రామ రామ, శివ పార్వతుల ఆనంద తాండవం అంశాలను జ్యోతిర్మయి గాయత్రీ, లాస్య, శివ, హాసిని, చందన, విలాసిని, చతుర్య, శ్రీకృతి, విద్య మొదలైన వారు ప్రదర్శించారు.శ్రీమతి విజయశ్రీగారు, శ్రీ రమేష్ చందర్, శ్రీధర్ రావు గారు, శ్రీ గంజి కరుణాకర్ గారు విచ్చేసి కళాకారులను అభినందించారు.

# పిట్లం ఆడబిడ్డలతో రాఖీ కట్టించుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ ఆగస్టు 09 ప్రే మానురాగాలను పెంచే పండుగ రాఖీ పండుగ ఆ ని కామారెడ్డి జిల్లా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. శనివారం పిట్లం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మండలానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కు రాఖీలు కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుకు రాఖీలు కట్టిన అక్కా చెల్లెళ్లతో పాటు నియోజకవర్గ ఆడబిడ్డలందరికీ రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఆయన మాట్లాడూతూ... తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా నేను కూడా మీ సోదరుడుగా,మీ అన్నగా,మీ తమ్ముడిగా మీ వెన్నంటి ఉండి..జుక్కల్ అభివృద్ధిలో మీ సహాయ సహకారాలతో ముందుకు వెళ్తానని అన్నారు..మా అక్కా చెల్లెల ఆశీర్వాదం నాపై ఎప్పటికీ ఉండాలని కోరుతూ మరోసారి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

# ఆదివాసీల పోరాట యోధుడు కొమురం బీమ్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 09 (నిజం చెపుతాం) శనివారం నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రం లోని బస్టాండ్ సమీపంలో గల ఉన్న కొమురం బీమ్ విగ్ర హానికి సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాల వేసి కొమురం బీమ్ జయంతి ని జరిపినరు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లోజు నర్సయ్య మాట్లాడుతు కొమురం బీమ్ ఆదివాసీల పోరాట యోధుడు తెలంగాణ పూర్తి నాయకుడు ఆయన చేసిన సేవలు కొనియాడారు సాధిద్దాం అనుకుంటు నినాదాలు చేసినారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ రాజేశ్వర్, సారంగాపూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ ఆది, మండల ప్రముఖ న్యాయవాది కేఎన్ఆర్ ట్రస్ట్ స్థాపకుడు కోర్వ నవీన్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ జగదీశ్వర్, అడెల్లి టెంపుల్ డైరెక్టర్ బట్టు భోజన్న, మాజీ అడెల్లి టెంపుల్ చైర్మన్ ఉట్లరాజేశ్వర్,మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, మండల కాంగ్రెస్ నాయకులు కేకే రావు, భూమన్న, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీం ఆశయ సాధన కృషి చేసిన నాయకుడు కేసీఆర్

### - బోథ్ ఎమ్మెల్యే శ్ అనిల్ జాదవ్

### - ఎమ్మెల్యే అనిల్ జాధవ్ రాఖీ కట్టిన ఆదివాసీ మహిళలు



బోథ్ నియోజకవర్గం 09, (నిజం చెబుతాం న్యూస్ టుడే)భీంపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని ఆదివాసీ ఆరాధ్య దైవం జల్ జంగల్ జమీన్ నినాదా సృష్టికర్త కొమరం భీంగారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్నారులు చేసిన ఆదివాసీ సాంప్రదాయ నృత్యాలను వీక్షించి వారికి నోటు బుక్కులను అందజేశారు. అనంతరం సభలో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ సమిష్టి జీవన పద్ధతులు, పరస్పర సహకారం, నిష్కల్మషమైన జీవితాలకు సాక్షాలే ఆదివాసీలని అన్నారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసమే ఆదివాసీ దినోత్సవం జరపాలని అన్నారు. మావ నాటే మావ రాజ్ కళను సాకారం చేసి గూడలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ గారిదని, గుస్సాడీ పండుగలను గుర్తించి ఏటా గుస్సాడీకి రూ. 10,000/- అందించి వారి పండుగలో భాగమైన ఘనత కేసీఆర్ గారిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారులి

# ఆదివాసీల హక్కులకై పోరాడుతాం



హుజూర్ నగర్ ఆగస్టు 9 నిజం చెప్పుతాం న్యూస్ ఆదివాసులపై జరుగుతున్న ఎన్కౌంటర్లను ఖండించండికొత్తపల్లి శివకుమార్ సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శిఅంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసుల హక్కులను కాపాడాలంటూ మావోయిస్టుల పేరుతో ఆదివాసులపై జరుగుతున్న బూటకపు ఎన్కౌంటర్లను ఖండిస్తూ సిపిఐ (ఎం.ఎల్ )మాస్ లైన్ హుజూర్నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీస్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీగా బయలుదేరి హుజూర్నగర్ చౌరస్తాలో నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆనందంగా ఉండవలసిన ఆదివాసీలు మధ్య భారతంలో మావోయిస్టుల పేరుతో అణిచివేతకు గురవుతున్నారు, ఆరు నెలల పసిపాప నుండి అనేకమంది మహిళలు అమాయకులైన ఆదివాసులను ఎన్కౌంటర్లు చేస్తూ ఆదివాసీలను నామరూపాలు లేకుండా చేయాలని బిజెపి ప్రభుత్వం చూస్తుంది సుమారు తొమ్మిది లక్షల కోట్ల విలువైన 28 రకాల ఖనిజ సంపద గల భూములను ఆదాని, అంబానీ బహుళ జాతి కంపెనీలకు కట్టబెట్టేందుకు అక్కడ ఉన్నటువంటి ఆదివాసీలను ఖాళీ చేసి అడవులను వారికి అప్పజెప్పి ప్రకృతిని పర్యావరణాన్ని ధ్వంసం చేసే కుట్రలు మోడీ ప్రభుత్వం చేస్తుంది కాబట్టి ఈ దుర్మార్గపు చర్యల్ని ప్రతి ఒక్కరు ఖండించాలి అని అదేవిధంగా ఈ దేశ మూలవాసులైన ఆదివాసీలను ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరు పోరాడవలసిన అవసరం ఉన్నదని అన్నారు , రాజకీయాలకు అతీతంగా అందరం ఏకమై పోరాటంలో ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ హుజూర్నగర్ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య, టియుసిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, టి యు సి ఏ జిల్లా నాయకులు షేక్ రజాక్, కృష్ణన్న, పి వై ఎల్ జిల్లా నాయకులు ఉబ్బపల్లి సైదులు ,సైదులు, పి డి ఎస్ యు నాయకులు మాతాంగి విజయ్, పిఓడబ్ల్యు జిల్లా నాయకులు చందన బోయిన లక్ష్మి, పి వి డబ్ల్యు నియోజకవర్గ ఉపాధ్యక్షులు సయ్యద్ రేష్మ, శ్యామల, నాగేంద్ర, సత్తమ్మ ,మాలాంబి, నరసమ్మ, ఫాతిమా, రంగయ్య వెంకటేశ్వర్లు లక్ష్మయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన వేడుకలు






శేరిలింగంపల్లి ఆగష్టు 09 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్ లోని రామాలయంలో జన్మదిన సందర్భంగా వేద పండితులచే ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భగవంతుని ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం తారానగర్ లోని శ్రీశ్రీశ్రీ తుల్జ భవాని అమ్మవారి ఆశీస్సులను అందుకున్నారు. రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ , రాగం అభిషేక్ యాదవ్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన సందర్భంగా వృద్ధులకు, పేద వారికీ ఆహారదాన కార్యక్రమం చేపట్టారు. శేరిలింగంపల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి చింతకింది రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ఆటో యూనియన్ మెంబర్స్ కి ఆప్రన్ లను కార్పొరేటర్ చేతుల మీదుగా పంపిణి చేశారు. క్రేన్ తో భారీ ఎత్తున గజమాల వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్ మరియు కార్యకర్తలు.స్లవీడీసీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్ విలేజ్ కమిటీ సమక్షంలో శాలువాలతో సత్కరించి, గజమాల వేసి కార్పొరేటర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, గఫ్ఫర్, శ్రీకాంత్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, అభిమానుల సమక్షంలో వార్డు పార్క్ చౌరస్తా నుండి మొదలుకుని క్రేన్ తో "భారీ గజమాల" వేసి జన్మదిన సందర్భంగా అలంకరించిన వర్టెక్స్ కింగ్ స్టన్ పార్క్ విల్లాస్ క్లబ్ హౌస్ వరకు భారీ ఎత్తున ర్యాలీగా తరలివచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శేరిలింగంపల్లిలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ బర్త్డే సందర్భంగా నేతలు హంగామా చేశారు. డిజె సౌండ్స్, బ్యాండ్ మేళాల నడుమ రోడ్లపై డ్యాన్సులు చేశారు. తమ అభిమాన నాయకుడి బర్త్డే సందర్భంగా ప్రధాన కూడళ్లలో భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేశారు. వేదికపై చేరుకున్న శ్రీ రాగం నాగేందర్ యాదవ్ ని పలువురు సన్మానించారు. స్థానిక శాసనసభ్యులు అరేకపూడి గాంధీ, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మరియు తదితర డివిజన్ల కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, పురప్రముఖులు, శేరిలింగంపల్లి నియజకవర్గం, రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసి కార్పొరేటర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మధ్యాహ్న విందులో రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన ప్రతిఒక్కరూ భోజనం స్వీకరించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. నా జన్మదినం సందర్భంగా విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, అభిమానులు మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో భవిష్యత్తులో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని ప్రతి ఒక్కరూ మనసారా కోరుకున్నారు.

# ఘనంగా నాగారం మండలంలో రాఖీ పౌర్ణమి వేడుకలు

నాగారం ఆగస్టు 09.నిజం చెపుతాం నాగారం మండల కేంద్రంలోని అని గ్రామాలలో ప్రజలు రాఖీ పౌర్ణమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. అక్కా చెల్లెల్లు, అన్నదమ్ముల ప్రేమానురాగాల బంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ సందర్భంగా అక్కా చెల్లెల్లు పుట్టింటికి వచ్చి అన్నదమ్ములకు రాఖీలు కట్టి, మిఠాయిలు తీనిపించుకొని ఆత్మీయ బంధాన్ని చాటుకున్నారు.హిహోమండలంలోనిహాఅనిహాగ్రామాల్లో రాఖీ పండుగ ఘనంగా నిర్వహించారు. తమ సోదరులకు రాఖీ కట్టేందుకు ఇతర గ్రామాల్లో ఉన్న మహిళలు పుట్టింటికి చేరుకున్నారు



# ఘనంగా ప్రపంచ ఆదివాసి.. దినోత్సవం వేడుకలు





**-సుబ్బంపేటలో.. కొమరం భీం విగ్రహావిష్కరణ..**
**-ముఖ్యఅతిథిగా.. అటవీ శాఖ చైర్మన్ పొదెం.**

చర్ల ఆగస్టు 9 (నిజం చెపుతాం) ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకలు పల్లె పల్లెన శనివారం ఘనంగా నిర్వహించారు ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి భద్రాచలం అదన పిఎస్పీ నరేందర్ ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ హాజరయ్యారు వారిని ఆదివాసి సాంప్రదాయాల నడుమ కొమ్ముల నృత్యాల డప్పు వాయిద్యాల నడుమ వారికి ఘన స్వాగతం పలికారు సిఐ రాజు వర్మ అధ్యక్షతన జరిగిన సదస్సు జరిగింది అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు నర్సిరెడ్డి. కేశవ్. ఆదివాసీ సంఘాల నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రజల పక్షాన పోరాడితే కాంగ్రెస్ నాయకులకు ఉలికెందుకు

**- రంగారెడ్డి జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు పల్లేటి జగన్..**

మాడ్గుల ఆగస్టు 09(నిజం చెపుతాం):కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యుడు సీనియర్ బిజెపి నాయకుడు ప్రజల పక్షాన పోరాడితే అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులకు ఉలుకెందుకని బిజెపి రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చాహా ఉపాధ్యక్షుడు పల్లేటి జగన్ ప్రశ్నించారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెన్షన్లపై చలో మాడ్గుల తాహాసిల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం నిర్వహించిన ధర్నాలో ఆచారి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు యేండ్లు పూర్తి కావస్తున్న ఒంటరి మహిళలకు,అర్హులైన వారికి నూతన పెన్షన్లు మంజూరు చేయలేదని వీటితో పాటు గీత కార్మికులకు లైసెన్సులు మంజూరు చేయలేదని ఒంటరి మహిళలకు 2000నుంచి 4000 రూపాయలు ఇస్తామన్న విషయాలను గుర్తు చేశారని ఆయన చెప్పారు.కాంగ్రెస్ పార్టీ తప్పులను ఎండ కడుతూ ఆచారి మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆచారి పై విమర్శలు చేయడం వారి అజ్ఞానానికి నిదర్శనమని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా ఇకనైనా కళ్ళు తెరుసుకొని ప్రజలకు పనులు చేయండి నోటికి వచ్చినట్టు వాగితే ఖబర్దార్ నాయకులారా అని ఆయన హెచ్చరించారు.



# సుబ్బంపేటలో కొమరం భీమ్ విగ్రహావిష్కరణ..

**- ముఖ్యఅతిథిగా అటవీ శాఖ చైర్మన్..పొదెం వీరయ్య**

చర్ల ఆగస్టు 9( నిజం చెపుతాం) మండలంలోని సుబ్బంపేట గ్రామంలో కొమరం భీం విగ్రహావిష్కరణ శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనకు డప్పు వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు ముందుగా గ్రామ పెద్ద కాక ముత్తయ్య జండా ఆవిష్కరణ చేశారు అనంతరం అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ పొదెం వీరయ్య కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. జై కొమరం భీమ్ ఆదివాసి చట్టాలను ప్రతిష్టంగా అమలు చేయాలి అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ సంఘాల నాయకులు కాంగ్రెస్. టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివాసి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

మాడ్గుల ఆగస్టు 09 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలో నూల పౌర్ణమి సందర్భంగా శనివారం మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సామూహిక గాయిత్రి ధారణ చేసుకోవడం జరిగింది. అనంతరం చేనేత జౌళి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు చేతుల మీదుగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీత అయిన మాడ్గుల మండలంలోని కొల్కులపల్లి గ్రామనికి చెందిన చేనేత కళాకారుడు గుర్రం చంద్రమౌళి నీ మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సత్కరించినట్లు మసన విష్ణు నేత చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు మసన అశోక్,వినోద్,గంజి రమేష్, యాదగిరి,ఎషాల వెంకటేశ్వర్లు,శివ,పెండేము రాములు,రాజు,గోషిక రాజు, శ్రీను,మసన కృష్ణయ్య ,బోద నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# మరణించిన వారి కుటుంబానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం

పాలేరు ఆగస్టు 09 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం మంగాపురం లో ఇటీవల మరణించిన ఇస్లావత్ సాల్లి వారి కుటుంబానికి, రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశానుసారం పది వేల రూపాయలు ఆర్థిక సాయం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నేపూసల సీతారాములు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నేపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య సీత, ఎస్టీ సెల్ అధ్యక్షుడు దిరావత్ రాధాకృష్ణ, మట్ట దుర్గారెడ్డి, ఇస్లావత్ గోపి, గ్రామ పెద్దలు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆధార్ ఫేస్ అథెంటికేషన్‌తో సరికొత్త రికార్డు

దేశంలో డిజిటల్ సేవలను మరింత సులభతరం చేస్తున్న ఆధార్ టెక్నాలజీ మరో కీలక మైలురాయిని చేరుకుంది. ఆధార్ ఆధారిత ఫేస్ అథెంటికేషన్ (ముఖ గుర్తింపు) వినియోగం రికార్డు స్థాయిలో పెరిగింది. గత నెలలో ఏకంగా 19.36 కోట్ల ఫేస్ అథెంటికేషన్ లావాదేవీలు నమోదయ్యాయని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) వెల్లడించింది. ఇది ఈ టెక్నాలజీ చరిత్రలోనే ఆల్ టైమ్ రికార్డు కావడం విశేషం.గత ఏడాదితో పోలిస్తే ఈ పెరుగుదల చాలా ఎక్కువగా ఉండటం గమనార్హం. గతేడాది జులైలో కేవలం 5.77 కోట్లుగా ఉన్న ఈ లావాదేవీల సంఖ్య, ఏడాది తిరిగేసరికి భారీగా పెరిగింది. అంతకుముందు నెల జూన్‌తో పోల్చినా 22 శాతం వృద్ధి నమోదైంది. అంతేకాకుండా, జులై 1న ఒకే రోజు అత్యధికంగా 1.22 కోట్ల లావాదేవీలు జరిగాయి. ఇది మార్చి 1న నమోదైన 1.07 కోట్ల రికార్డును అధిగమించింది.ప్రస్తుతం దేశవ్యాప్తంగా 150కి పైగా సంస్థలు ఆధార్ ఫేస్ అథెంటికేషన్ సేవలను వినియోగించుకుంటున్నాయి. వీటిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, టెలికం ఆపరేటర్లు ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారంగా పనిచేసే ఈ టెక్నాలజీ ద్వారా సేవలు సురక్షితంగా, వేగంగా అందుతున్నాయి.ముఖ్యంగా సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ప్రయోజనాలు అందించడంలో ఈ టెక్నాలజీ కీలకపాత్ర పోషిస్తోంది. జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం (ఎన్ఎస్ఏపీ) కింద పింఛన్లు అందుకునే వారు సులభంగా తమ గుర్తింపును ధ్రువీకరించుకుంటున్నారు. జులైలో 13.66 లక్షల మంది లబ్ధిదారులు ఈ ఫీచర్‌ను ఉపయోగించుకున్నారు. దీంతో పాటు, దేశంలోని 850 వైద్య కళాశాలల్లో హాజరు నమోదుకు, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్సీ), రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ (ఆర్ఆర్‌బీ) వంటి నియామక సంస్థలు అభ్యర్థుల వెరిఫికేషన్ కోసం కూడా దీనిని వాడుతున్నాయి.మరోవైపు, ఫేస్ అథెంటికేషన్‌తో పాటు వేలిముద్రలు, ఐరిస్ వంటి అన్ని రకాల ఆధార్ అథెంటికేషన్ లావాదేవీల సంఖ్య జులైలో 221 కోట్లకు చేరింది. అదేవిధంగా, ఆధార్ ఈ-కేవైసీ లావాదేవీలు 39.56 కోట్లుగా నమోదయ్యాయి. ఈ గణాంకాలు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల పంపిణీలో ఆధార్ పాత్ర ఎంతగా విస్తరిస్తోందో స్పష్టం చేస్తున్నాయని యూఐడీఏఐ ఒక ప్రకటనలో తెలిపింది.